


సకలవైద్యశాస్త్ర ప్రవీణ, సంగీత సాహిత్య విద్యా[illegible].

బాబు పి. యస్. శేషనా[illegible]

గుంటూరు.

శ్రీ రస్తు.

శ్రీ రాధాగోపాలకృష్ణపరబ్రహ్మణే నమః

శ్రీమ దనంత నిగమాంత పరమ తత్వార్థ
ప్రకాశకంబును, దర్శనస్పర్శన శ్రవణ
పఠనాదులచే సకల పాప నిబర్హ
ణంబును, శ్రీపురుషోత్తమ
పూర్ణావతార పవిత్ర జన్మ
చారిత్రంబగు

శ్రీ రామ జననము.

అను నీగ్రంథము
శ్రీరాధాగోపాల కృష్ణచరణారవింద సేవకుండును
గుంటూరు నగరనివాసియునగు

బాబు పి. యస్. నౌషర్వాన్‌జీ కవిచే

హరికథారూపంబున రచియింపఁబడి
శ్రీహయగ్రీవ కరుణాకటాక్ష, సంలబ్ధ [illegible] ధుర్యులగు
శ్రీమాన్ కొమాండూరు శ్రీనివాసాచార్యుల వారిచే
పరిష్కరింపఁబడి

గుంటూరు, చంద్రికా ముద్రాక్షరశాలయందు
నేతద్గ్రంథకర్తృపుత్రునిచే నయిదవసారి ముద్రింపించి
ప్రకటింపఁబడియె.

గుంటూరు.

1924 సం॥

దీని వెల రు. 1—0—0

నోటీసు.

ఈగ్రంథము యిండియా గవర్నమెంటువారి 1867 సం॥ 25 ఆక్టుప్రకారము రిజిష్టరు చేయఁబడియున్నదిగాన దీనిని నా యనుమతిని పొందక నితరు లెవ్వరును నచ్చువేయకూడదు. మఱియు నీగ్రంధముయొక్క టైటిల్ పేజియందు మాముద్రయును, మాచేవ్రాలును దలిగియుండును. ఆలాగు లేని పుస్తకమును బట్టికొని మాపేరబంపినవారికి గొప్పబహుమతి యీయఁబడును.

ఇట్లు,

బాబు. పి. యస్. నాషక్ వాజ కవి సన్సు.

ప్రకటన.

శ్రీకబీరుదాసు చారిత్రము, శ్రీరామజపనము, శ్రీయునాని వైద్య సంజీవని మొదలుగాగల గ్రంథములు 1924 సంవత్సరము డిశెంబరు నెలాఖరువరకు ఒకేసారి మొత్తముగా కొనువారికి 12 పుస్తకములకు 1 ప్రతియున్ను 25 పుస్తకములకు 3 ప్రతులున్ను 20 పుస్తకములకు 8 ప్రతులున్ను 100 పుస్తకములకు 20 ప్రతులున్ను కొన్నరకములుగానే కమీషన్‌గా నీయఁబడును. దీర్ఘరోగపీడితులు తమ వ్యాధి స్వభావమును క్రమముగా వ్రాసి పంపించిన మావలన మేలైన వైద్యసలహాలను పొందగలరు.

ఇట్లు

బాబు. పి. యస్. నాషక్ వారి కవిసన్సు,

గుంటూరు.

గుంటూరు.

[illegible]

శ్రీరస్తు

శ్రీరాధాగోపాలకృష్ణపరబ్రహ్మణేనమః.

పీఠిక.

శ్రీయనంత కల్యాణ గుణధాముండగు నయ్యిందిరా రమణుని సుందర చరణారవిందంబులమితభక్తిచే నిరంతరము గొలచు భగవద్భక్తాగ్రేసర శిఖామణులగు సుజనులందరకు వందన పూర్వకముగా విన్నవించు విన్నపంబేమనగా, తావక కరుణావిశేషంబున మాబాబాగారు రచించిన శ్రీకబీరుదాసుచారిత్రంబు [illegible] వెలువడిన కొన్నిమాసంబుల లోపలనే దాదాపుగా మదరాసురాజధాని యందలి జిల్లాలన్నిటియందును, రంగూన్ మొదలగు బ్రిటిష్‌బర్మారాష్ట్ర ప్రాంతములయందును హైదరాబాద్ ఆకోలా మొదలగు దక్కన్ దేశములయందును వ్యాపించి యిప్పటికి సత్పురుషులచేమిగుల సన్మానింపబడి యిప్పటికి 12 వ తూరి ముద్రింపబడి భక్తజనాదరణీయము గాంచుటయేగాక పెక్కండ్రు జను లిట్టిగ్రంథ మింకొకదానిని రచియింపుడని సారెసారెకు వారిని ప్రోత్సాహపరచుచుండుటంజేసి కరుణాముదితమంగి భక్తాభీష్టఫలప్రదుండగు శ్రీరామునిచారిత్రంబు దర్శన, స్పర్శన, శ్రవణ పఠనాదులచే నొక్కొక్కటియే మహాపాపంబులం బాపనోపు సామర్థ్యంబు గలిగియుండుటను ప్రతీతింబట్టి యట్టిమహనీయుని జన్మచారిత్రంబు వారినెన్నోవెలుగ రచియింప నిచ్చగించి తొలుదొల్త బంగాళీ, మరాటీ రామాయణములందుగల నూతన కథాసందర్భముల గ్రహించి శ్రీరామజననంబను పేరిట నీపుణ్యచారిత్రంబు శ్రీకబీరుదాసు చారిత్రంబువలె తోచినపోగకు నచ్చటచ్చట పెక్కునీతి హాంశంబులును చిత్రవిచిత్రములగు దయ త్యాగపుకథలు, శ్లోకములు కీర్తనలు, సామితెలు మొదలగు ననేక హాంశంబులు జేర్చి మిగుల మృదుమధుర వాక్కుల సమకూర్చుటయే గాక తత్ప్రియమిత్రులు కొందఱు శ్రీరామజనన కథామధ్యంబున నచ్చటచ్చట కొన్ని పద్యంబు లేర్పరచిన మేలుగానుండునని వక్కాణించుటంజేసి యట్టి పద్యంబులు సహా కొన్నిటిని రసవంతంబుగా రచియించి ముద్రింపించియుండు సంగతియెల్లరకు విదితంబేగదా! ఈశ్రీరామజనన చారిత్రంబును శ్రీకబీరుదాసుచారిత్రంబునవలె పెక్కుదేశంబులయందలి పరమభక్తాగ్రగణ్యులచే నామోదింపబడి సన్మానముగాంచుటచే ముద్రింపించిన వేయిప్రతులును వెలపోవుటయేగాక పెక్కండ్రుభక్తజనులు శ్రీరామజనన గ్రంథమునకయి పలుమారు కోరుచుండుటంబట్టి మఱల నీగ్రంథమును ఐదవతూరి చక్కగ ముద్రింపంజేసి ప్రకటించితిమిగాన భక్తశిరోమణులగు మహామహులు దీనింగొని మమ్ము ధన్యులంజేయం జూచుటేగాక మఱియునిట్టిపుణ్యగ్రంథంబులం బ్రకటింప నూతనోత్సాహంబు కలిగింపం జూచెదరని నమ్ముచున్నారము.

గుంటూరు.
౧౮–౧౦–౨౮

ఇట్లు,
భవద్విధేయులు,
బాబు. పి. యస్. నాగేష్ నాయక్ కవిసన్సు.

యునానివైద్యసంజీవని.

యునానీవైద్యగ్రంథము.

అపూర్వమగు నీ వైద్యసారరత్న గ్రంథము వ్యాధిగ్రస్తులగు నెల్ల వారికిని సంజీవని యనియే నొక్కి వక్కాణింపనగు. మహోత్కృష్టమైన యీగ్రంథమునందు దేహసంబంధి అవయవములు, ఔషధసేవ లేకనే ఆరోగ్యమును బొందనగు నుపచారములు, శస్త్రముచే వికారరక్తమును తొలగించు విధము, కొమ్ము, జలగలు పట్టించి దుష్టరక్తమును తొలగించుట, విషాన్నమును పక్వపరచుట, విరేచన సాధనములు, వమనౌషధప్రయోగములు, దుష్టవాయువును మూత్రము వెంట వెడలించుట, శరీరమందలి ముఖ్యావయవములకు బలము కలిగించు వస్తువుల వివరము, ఔషధముగాను పథ్యముగాను నుపయోగించు వస్తువులు, శిరస్సునందు పుట్టు రుగ్మతలు, నేత్రరోగములు కనురెప్పలయందు కలుగు రుగ్మతలు, కర్ణరోగములు, నాసికారోగములు, నోటియందును, జిహ్వయందును కలుగు రుగ్మతలు, పెదవులయందు పుట్టు వ్యాధులు దంతములు, చిగుళ్ళయందు కలుగు వ్యాధులు, గొంతు, అంగిలి, ఆహారము దిగు గొట్టము, శ్వాసనాళమార్గము ఊపిరితిత్తులు నిండుకొను రోగములు, జీర్ణాశయమునందు పుట్టు రుగ్మతలు, గుండెరోగములు, స్త్రీలకు స్తనములయందు పుట్టు రుగ్మతలు, అన్నకోశ రుగ్మతలు, కాలేయమునందు కలుగు వ్యాధులు, ప్లీహము, మూత్రకోశరుగ్మతలు, ప్రేవులయందలి వ్యాధులు, గుహ్యస్థాన రుగ్మతలు, కండరములయందు పుట్టువ్యాధులు, మూత్రకోశ రుగ్మతలు పురుషుల జననేంద్రియములకు కలుగువ్యాధులు (సంగరోగములు) కేవలము స్త్రీలకే కలుగువ్యాధులు (ఋతుసంబంధవ్యాధులు) వీపు, చేతులు, కాళ్లయందు పుట్టు వ్యాధులు, చెక్కుపొరలకు [illegible] వ్రణములు, కురుపులు, గడ్డలు, చర్మరోగములు, వెండ్రుకలయందు కలుగురోగములు, సర్వాంగమునందు పుట్టువ్యాధులు, అవాంతర రుగ్మతలు, గాయములు, దెబ్బలు, ఎముకలు విరుగుట, కాలుటను గురించి విషములను గురించియు, విషజంతువుల కాట్లను గురించియు, నాడీనిదానము, యూనానీ వైద్యశాస్త్రమునకు సంబంధించిన మాత్రిపదార్థ, వైద్యులకు వలయు ముఖ్యవిషయములు వగైరా నెన్నో వెలలేని విషయములు కలిగి ప్రపంచమునకే వైద్యగ్రంథంబు కలదాయను నాశ్చర్యం బెల్లరకు కలిగించుచున్నయది. ఈగ్రంథంబునందింతవరకు తెలుగున లేనివియుండని పెక్కువ్యాధుల పేర్లు, లక్షణములు, నిదానములు చికిత్సలు కలిగియుండుటచే యూనానీవైద్యసంజీవని యనుపేరు దీనికి సార్థకనామంబయ్యున్నదని గొప్పగొప్పశాస్త్రజ్ఞులు తమయభిప్రాయములు తెలిపియున్నారు. ఇందు సకల సర్వవిధరుగ్మతలకు వెంటనే గుణపరచుటకు తగిన సాధనములు, ఔషధచిట్కాలు, షర్బతులు, శికంజబీనులు, హల్వాలు, జవారిషులు, మాజూనులు, సఫూఫులు వగైరా పెక్కువిధంబులగు ఔషధరాజంబులు సేయు విధం

బులుసహా విపులముగా వ్రాయఁబడుటచే నీమహాగ్రంథము షాహుకారులు, ఉద్యోగస్థులు, సబ్ డ్యూటీఆఫీసర్లు, వకీళ్ళు, వర్తకులు వెయ్యేల ప్రతివారివద్ద నిస్సందేహముగా నెల్లప్పుడు నుండఁదగియున్నది. ఇందలివిషయములకు సరియైన తెనుగు పేళ్లుసహా వ్రాయఁబడినవి. ఈ వైద్యయోగరత్నగ్రంథము సుమారుగా ౮౦౦ పేజీలు కలిగి మంచి కాకితములపై ముద్దుగా ముద్రింపబడియున్నది. ఇప్పటికి సెకండు గ్రంథములు చెల్లి పోయినవి. కాని సెకండుప్రతి సుజనులును, స్నేహితులును యీగ్రంథము బీదసాద యను భేదములేక యెల్లరకు సులభముగా లభించి యీనూతనవైద్యసాంప్రదాయ మందఱికి దెలియుటకై గ్రంథముయొక్క వెల సాధ్యమైనంతవఱకు తగ్గించినగాని బహుళప్రచారముగా నుండదని సాధారణముగ నాకు తోఁచుచుండుటచే 1924 సంవత్సరము డిసెంబరు నెల ఆఖరులోగా గొనువారికి ప్రతియొకటికి రు. 1 0 0 చొప్పున వెల యేర్పాటుచేసితిమి గాన వలయువారు యీసమయమును పోగొట్టుక శీఘ్రముగా గ్రంథమునకై దరఖాస్తులు బంపఁ గోరుచున్నాను. కొద్దిప్రతులు మాత్రమే ప్రస్తుతము మిగిలియున్నవి. 1925 సంవత్సరాది మొదలు యీగ్రంథము తిరిగి యథాప్రకారముగా ప్రతి ౧కి రు 3-8-0 వెల చొప్పున విక్రయించబడును. ఇందలి యోగములు గాని, సిద్ధౌషధములు గాని, వైద్యసంబంధమగు సందేహములు గాని కలవారు యీగ్రంథకర్తకు జాబువ్రాసి వారి చేత వ్రాయించుకొని తెలిసికొనవలెను.

ఇట్లు,

శ్రీమ. పి. యస్. నాగభూషణనాయుడు, ప్రకాశకుఁడు.

గుంటూరు.



శ్రీరామజనన గ్రంథమునుగూర్చి పండితప్రకాండు లనేకు లిచ్చిన యభిప్రాయము లలో నిందు స్థలముచాలమింజేసి కొన్నిటినిమాత్రము క్రింద ముద్రింపించినారము.

శ్రీ

ఆ. పండితవర ! తాముపంపినశ్రీరామ। జననకథ కబీరుసాధు చరిత।
మనువత్సరపుకథయునుశివరాత్రిమ । హాత్మ్యమునుదగంగ నందుకొంటి.॥

క. పొత్తములు నాల్గుఁగొని బ్రి। యోత్తరమిూకుంటినింత దూరముకరుణా।
చిత్తులరై క్షమియింపుడు । ధీోత్తమ ప్రార్థింతు మిమ్ము దోషజ్ఞుఁడనై ॥

చ. ఇనవగిరేంద్రనాడు రచియించిన యీప్రబంధ మెంతయున్ ।
సురుచిరవాక్యసంపదల శోభిలుచున్నది గానికంటె నేఁ ।
బ్లగమరు రాముజన్మకథ ధన్యులు శ్రీహరిదాసు లీకవిన్ ।
స్మరణమె జాలు మాకు పరసాగ్రిణి శ్రీనహంషేగువానుజీ॥

ఇట్లు తమ విధేయుఁడు,

నిడుదవోలు సుందరము,

కార్యదర్శి. శ్రీ ఆంధ్రపుస్తకభాండారకార్యస్థానము,

శ్రీ విజయనగరము

గుంటూరుపురనివాసులగు మ॥ బాబు పి. యస్. నౌషర్ వాజీగారిచే ఆంధ్రంబున హరికథారూపంబున రచియింపంబడిన శ్రీరామజననమను పుస్తకము మాపత్రికాస్థానము నలంకరించినది. కేవలభక్తిపూర్వకమగు భగవద్గుణానువర్ణన సుధారస పూరితంబయ్యును, పామరులనుఁ దుదకుమాటలురానట్టి స్తన్యపానముజేయు బసిబిడ్డలకు నయిత మాకర్షకమగు మృదుమధుర సులభశైలిచేఁ, బ్రీత్యాసక్తిగఁ బనిఁబూని యాంధ్రభాష నభ్యసించి గ్రంథరచనగావించిన యుత్తరహిందూస్థాన నివాసులలో మాకుఁ దెలిసినంతవరకు నీగ్రంథకర్తయే ప్రాముఖ్యుఁడుగా నేర్పడిన గౌరవ మత్యంత శ్లాఘాపాత్రముగానున్నది. వెండియుఁ బామరజనాజ్ఞాన తమఃప్రవేశనసాధకంబులగునట్టి భక్తిరస గ్రంథంబుల మెండుగ రచింప నీగ్రంథకర్తకుం బాంచజన్యధరుం డమిత దయాసాంద్రుండై తోడ్పడుఁగావుత.

ఆంధ్రపత్రిక,

మదరాసు.

గుంటూరు నందలి మ॥ రా॥ రా॥ శ్రీ బాబు పి. యస్. నౌషర్‌వాజీ గారిచే రచియింపంబడి మాకంపఁబడిన శ్రీరామజననము, శ్రీకబీరుదాసు చారిత్రము గ్రంథముల మేము జదివి చూచి నారము. ఇయ్యది హరికథ యగుటచే హరిభక్తు

లకత్యంతోపకారము, గ్రంథకర్తగారు కథాంశములకు పూర్వము నలుబది పుటలలో భక్తజనులకు భగవన్మహిమాను వర్ణనాత్మకమయిన నయవిరచనఁ గానించినారు.

* * * * * * * * *

గ్రంథమంతయు సర్వజన సమాదరణీయంబైన శైలితో రసవంతంబుగ రచింపబడినది. శ్రీకబీరుదాసు చారిత్రము పంద్రెండవతూరి ముగింపబడుట చూడ నీ గ్రంథమునకు విశేషవ్యాప్తి గలిగినట్లగపడుచున్నది. గ్రంథమంతయు ద్రాక్షాపాకంబునఁ పైశికీవృత్తి ననుసరించి వ్రాయఁబడినది.

స్మృత్యాంతమంజరి,

చెన్నపురి.

శ్రీయఃపతియై, శ్రీవైకుంఠనికేతనుండై, యుభయ విభూతినాయకుండై, సూర్య చంద్రానలంబులకంటె నతిదీప్తంబై, సర్వాతిశయమై, భోగ్యభోగోపకరణ భోగస్థానములచేఁ బరిపూర్ణమై, జ్ఞానానంద ఘనకంబగు పరమపదంబున శ్రీ, భూ, నీళా సమేతుండై నిత్యసూరులవలన సేవ్యమానంబైయున్న శ్రీమన్నారాయణానిసరిఘాజ్ఞానుగ్రహంబుచే నీయవనియందు నవతరించిన పరమభక్తులు, మహానుభావులు, జ్ఞానపూర్ణులు, ధన్యులు, నాకత్యంతప్రియమగు కుకవిరేణ్య సుగుణమహారాష్ట్రీ బాలా. మ. యస్. నాగరాజ్ వాణి గారతిదయతో నాకుఁ బంపిన శ్రీరామధ్యానము, శ్రీకబీరుదాసు చరిత్రాది సద్గ్రంథములు జూచి యత్యానందాబ్ధిలోఁ దేలినాఁడను. ఇకమీఁదటను రచించి ముద్రింపించు గ్రంథములన్నియు నీలాగునె యాదాసుని యందు మిక్కిలి దయయుంచి పంపుమందుగని మహాత్ములను, కవిపన్నగులు రేవగ వారి దిక్కుఁగూర్చి మ్రొక్కుచుండు వాఁడను.

ఇట్లు దాసానుదాసుఁడు,

పుష్పాల రామదాసు,

బెంగుళూరు.

ఆర్యా!

తమచే రచియింపఁబడిన హరికథారూపంబగు శ్రీమన్మహానుభావ కబీరుదాసుగారి చరిత్రము, శ్రీరామధ్యానమను సద్గ్రంథముల నెనిమిదింటిని రెండుమారులు చెప్పించుకొని యుంటిని. దీనియందమర్చియుండిన సంసారవారిధిని దాటుటకయోగ్యంబులంగ నుండగా ని సాస్త్రపిహితులు కొందరు ఆశ్రితులై కొనిరి. సకల సహాయవంతుల చెప్పించి యనేక భక్తసమూహములకు వెల్లడిఁ జేసితిని. ఈ మృదుమధుర సుధాపూర పూరితంబైన కథావాక్యల్లరీమనుల కతి మనోహరంబుగ నున్నంబునానాటె. కావున వారందరికిని యంద్ర ఛాలనయాభియు వినయమ్ములతో గాలించి యీ సద్గ్రంథము మా

నులకుఁ గలిమాయాకల్పితమైన సంసారాంధకారమును విముక్తి జేసి ముక్తిమార్గంబుం బురికొల్పి యిహపరసౌఖ్యంబు లనుభవింపఁ జేయుటకుఁ బ్రధానమార్గంబుగ నున్నదని వక్కాణించిరి. మఱియు వారనేక ప్రతులు దెప్పించుకొనుటకు సిద్ధాయత్తచిత్తులైయున్నవారు.

ఇట్లు విధేయుఁడు,

కరణం, లింగప్ప,

గోరంట్లపల్లి, కడపజిల్లా.

అయ్యా !

ఇట్టిమహా అద్భుత నవరసభరితమైన "శ్రీరామజననమనే గ్రంథము" తమచేఁ చియింపఁబడి యున్నది. ఇదివఱ కెన్నఁడు విని కనడము లేదు. యీ ౧౬ పటాలము (Madras) Infantry) లోనున్న సుబేదార్లు, జమేదార్లు యింకాయుండబడ్డసకలమయినగనులు నీగ్రంథమునువిని మిక్కిలి యానంద పరవశులమై యున్నారము. ఇదివఱకె యీగ్రంథము తెప్పించి యానందింపక పోవడము మాపొరపాటుగా నున్నది.

ఇట్లు మతిక విధేయులు,

యం. దుర్గయ్య, నాయక్, కర్లింపల్లి, వెంకయ్య.

ఐ. కంపెనీ. 16 నంబరు యం. ఐ. సింగపూర్. స్ట్రెయిట్సు.

Sir,

Having bought a copy of Your Kabeerdas Charitram, I studied it well. The sty le is worth appreciating, The work is too intelligeble and usefull Every house must contain a copy. I think it can root out the mean ideas of vile creatures in this universe.

I beg to remain, Sir,

Most obediently yours.

OPIRALA KRISTNAMOORTY,

Cocanada.

క. సుమమధుపూరితనిధి యగు । రమణీయకధారు లొలుకు రామజననముౝ ।
గమనింపఁబరనకును శ్రీ। ఘుప్రము బంపుము దడవులేక ఘనభక్తమణీ॥

ఇట్లు భవద్విధేయుఁడు,


పీతాంబరము వెంకటసుబ్బాశాస్త్రిలు,

శ్రీకాళహస్తి.

7.

గ్రంధముల మెము





శ్రీరస్తు.

శ్రీరాధాగోపాలకృష్ణపరబ్రహ్మణేనమః

శ్రీరామ జననము.

శా॥ శ్రీకాంతామణిఁ దేటలేనగస్ఫురల్ ♦ జిహ్మాంచునెవ్వానిపై
నేకాంతంబునఁ గూర్మి ముప్పిరిదునో ♦ హేలాత్రినాస్రముపై
తూకంజాతము మోడ్చి సోలుసకియై ♦ గాంగాముంత్ శేషని
య్యాకేళిన్ దనుపార్చు శ్రీహరి నెడన్ ♦ ధ్యానింతు నిష్టాప్తికిన్.

చ॥ ఉంకిలిలేక నాదుహృద ♦ యంబున నిల్చి మనోమనోమతా
తంకములంబొలంచి సత ♦ తంబు ధరింపఁగ వేడికొల్తు మీ
నాంకభయాపహారులఁ గృ ♦ తాంతవిదూరుల భక్తశాంతికి
శంకరులన్ సతామరస ♦ శంకరులన్ శుభదప్రకారులన్.

ఉ॥ కందువతమ్మిపూప్రదగు ♦ సద్దయగాఁగొని పల్కుబోటితో
నాదముగాఁగఁగూడి యన ♦ యంబు జగంబుల దాపుసేయఁజే
యందలపూరషానినిచ ♦ యంబు నగొప్పడి బంట్లుగా గెలో
పొందెడిసల్వ మాకొసఁగు ♦ నన్నుతినాగ్వథనంబు నాయుఖన్.

విఘ్నేశ్వర ప్రార్థన

రాగము-హిందూస్థానికాఫీ ఆటతాళము.

రాజగజానన। రంజితసుజనా। రాజ॥ రాజా। రవితేజ। విభ్రాజా। సురపూజానుత॥ రాజ॥ శంకరప్రియసుత। సకలేశ దివిజహిత। పంకజముఖసగ భామినిదాహిత్ర। పంకసహిత। పలాశదమనా। భవ్యమానస। తాపశమనా। నంకడియరాదేలరా। వరభక్తహృదయాంబుజసదన॥ రాజ॥ దురితవినాశనీ। సరియెవరురా। మజిమతినిన్నమది। గోరితిగిదరా। గరికెపూజల మెచ్చుహెచ్చుగు॥ గబ్బివేలుపుసివటుచును। సిరతెముకువరభక్తిచేహ్రా। స్నీరజాంతర మందుసిల్వితి॥ రాజ॥ విఘ్నవినాయక। విఘ్నచ్ఛేదక। విఘ్నవిభాసావిక। సిదరహాస। విఘ్నములదొలగించుమీాకృతి। విఘ్నరాజలంబోదరాయ। విఘ్నకరశుభకరానిాషర్। వినుతమంగళకరాగుణావరా॥ రాజ॥

సా, రిమపనిసరిగరిసనీ రిసనిసనిధనిపమగా, మపధపమగరిగమసా,
సా, మజముఖదిపిజపినుతా, సకలకపిననప్రణుతా, జగదవనగుణసయుతా,
రిగమా, పనిసా, రిగమా, గరిసనిదనిపమగరిసరి, మాపనిపానిసగారిస,
కమలా, స్థగణా, వరణా, సుతిరుపసమపతిరణ, పూరణమోదకపారణ,
రిమపమాపనిసానిప, మగరిస, గరిస, మగరిమ, పమగరిస,
వాణశేఖరధారణ, పతజన, భవన, నివసన, మృదుహాసన.

సరస్వతి ప్రార్థన.

రాగము- బేహాగ్-మిశ్రమతాళము.

జయవాణీనమ్మితిగీర్వాణీ॥ జయ॥ పురాణి। కల్యాణి। విధిరాణీ। యలవేణీ॥ జయ॥ శుభాంగీ। భవదూరీ। సతహారీ। హాస్యాగ్రకీర॥ జయ। సరస్వతీ। వసుమతీ। హితమతి నొసగ్ దాసాగతి॥ జయ॥

శ్రీయాంజనేయ ప్రార్థన.


రాగము - హిందుస్థాని కాఫీ - చాపు తాళము.

పవననందనఘనపావననామశ్రీ । రామదాసపావనహేహా ॥ప॥ అరెయ రెలాలా॥ పవ ॥ భవదుఃఖహారణా భంజితకర్బురగణా । పూజితమృదుచరణా ॥ అరెయ ॥ పవ ॥ సాగరోత్తారణాయా । జలధిగర్వాభరణా। సీతామాతసంతాపహారణా ॥ అరెయ ॥ పవ ॥ నారాయణదాసప్రభు। యమితతేజోంబుభు । పోషితభక్తవిభు ॥ అరెయ ॥ పవ ॥

ఇట్లిష్టదేవతా ప్రార్థనంబుగావించి, నూతన పురాతన కవికుల సత్కృతులకుం బ్రణమిల్లి, సకల సుజన భక్తబిడౌజులకు దండంబున నింపొంద వందనంబులొనర్చి, కృతకృత్యుండనై భక్తాభీష్ట ఫలప్రదుండును, మత్కృతినాయకుండునగు శ్రీరాధాగోపాలకృష్ణునకు త్రికరణ శుద్ధిచే సమర్పితంబుగా మృదుమధుర సుధాధారాకలితోక్తులనాయొనర్పం బూనిన శ్రీరామ జననంబను నాటకంబునకుం గథాక్రమం బెట్టిదనిన.

శ్రీరాధాగోపాలకృష్ణ పరబ్రహ్మార్పణమస్తు.





శ్రీ రాధాగోపాలకృష్ణపరబ్రహ్మణే నమః

శ్రీరామజననము.

(మొదటి భాగము)

ప్రస్తావన.

రాగము – శంకరాభరణము – ఆదితాళము.

పల్లవి ॥ శ్రీరామ । రాధాకృష్ణ ॥ మోహా ॥ భళ్లా నీకే లాలా ॥ ... ॥ ఆగమశాస్త్రనిగమాగమస్వరూపా । శేషశయన ముకుంద ॥ భళ్లా నీకే లాలా ॥ ... ॥ ... తుమనసా మోహామా । కారుణ్యరత్నాకర । భళ్లా నీకే లాలా ॥ మోహా ॥ ... పనిమేశాసు ... దితా । ... దాసానుదాస ... రా ॥ భళ్లా ॥ మోహా ॥

శ్లో॥ గతే రత్నం గానం, గగనతలరత్నం దినమణిః,
నిశారత్నం చంద్రః, శయనతలరత్నం శశిముఖీ,
సభారత్నం విద్యా, శ్రవణపుటరత్నం హరికథా,
నదీరత్నం గంగా, నృపతికులరత్నం రఘుపతిః ॥

అనగా కంఠమునకు సంగీతము రత్నమువంటిదట. ఆకాశమునకు సూర్యుడు రత్నమువంటివాడట. నిశసమయమునకు చంద్రుడు రత్నమువంటివాడట. శయన గృహమునకు భార్య రత్నమువంటిదట. సభలో ప్రకాశించుటకు విద్య రత్నమువంటి దట. శ్రోత్రమునకు హరికథ రత్నమువంటిదట. నదులన్నిటియందు గంగానది రత్న మువంటిదట. భూపాలురందరిలో శ్రీరామచంద్రుడు రత్నమువంటివాడట కావున "ఇదిగో మనకీ సంవత్సరం పత్తిఫ్యాక్టరీలో మూడేళ్లు స్తయిగాని బళ్ళారిబియ్యం బ్యాగులో నాసిగాయున్నదే; దగ్గరదగ్గర నొకడ కారు చెయితిరిగేటట్టున్నది. సరేకాకి నాడకోర్టాగిరాకి సుట్టువున్నదని" రేయుంబవలీప్రకార మైహికవిషయమై ముచ్చటించక వ్యవహారకాలమంతుతప్ప తీరుకగానున్న వేళలలో "శ్రవణపుటరత్నం

హారికథ" యనునీతిచే శ్రోత్రేంద్రియమునకు రత్నమువంటిదగు[illegible] సచ్చరిత్రము వినుటచే యెక్కి[illegible] మేలు [illegible]. అ[illegible] సేయుట[illegible] మాను గా.

శ్లో॥ నందం త్యుదితే ఆదిత్యే [illegible] త్యస్తమితే [illegible]॥
ఆత్మనో నావ[illegible] ధ్య[illegible] మనుష్యా [illegible]॥

అను శాస్త్రోక్తిచే సాధారణము గా [illegible] లములోని [illegible] సూర్యో దయించిన ప్రాతఃస్నానము సేయుటకును [illegible] సమించిన [illegible] సేయుటకును, [illegible] త్నించుటకాని [illegible] క్రమముగా [illegible] [illegible] కథలచే ప్రతిదినము క్షీణించుచున్నదని గ్రహించి [illegible] [illegible] [illegible] సంసారంబను సముద్రం [illegible] నిత్యానంద ప్రదాయియగు మోక్ష [illegible] మును చేకొనుటకు [illegible] యత్నింపక [illegible] పదార్థమ్ము [illegible] ములు [illegible] లో [illegible] ముతో [illegible] ములని [illegible] సంబంధ [illegible] [illegible] . [illegible]

శ్లో॥ [illegible]
[illegible]॥

అనుటచే, [illegible] ము [illegible] [illegible] [illegible] [illegible] కంఠమ్ము [illegible] పోయినను [illegible] పోయినను, మానవుని యొక్క మాత్రము [illegible] వృద్ధు [illegible] [illegible] భాగ్య [illegible] ప్రతి [illegible] దవికేగి మహాప్రయాసతో [illegible] [illegible] స్వల్పదారిద్ర్యం [illegible] తనపొట్ట [illegible] యినను [illegible] ములను [illegible] బోషించు [illegible]. ఇట్లుండ [illegible] కాలసంబంధ [illegible] [illegible] నాలుక [illegible] ప్రాణంబులు [illegible] [illegible] ప్రతిదిన [illegible] [illegible] [illegible] [illegible] యెలు [illegible] యమ [illegible] ప్పుడు [illegible] [illegible] [illegible] పూర్వపుణ్యముచే [illegible] [illegible] శంకరదయచే [illegible] మను [illegible] అపలుకుల [illegible] డనే [illegible] [illegible] భాగ్యవంతు [illegible], యమ [illegible] గా, [illegible] సంచిన [illegible] [illegible] [illegible] [illegible] బోషించు [illegible] [illegible] [illegible] మాన్యాయాసముతో [illegible]

పోయులేక క్రిందఁబడవైచితిని—ఇపుడు కొంత సేదదీరి యున్న వాఁడనగుటచే నీపాపు నాతలపై కెత్తుట కవకాశముపడమింజేసి నిన్ను బిలిచితి, కావునననుగ్రహించియీపాపును నాతలపై కెత్తుమని వచించినాఁడట- కాబట్టి మనుష్యునకెన్ని సంకటములుప్రాప్తించిన ను సంసారాపేక్ష వీడుటప్రియముగాదు- మఱియు జీవునకు బాల్య, యౌవన, కౌమార, వార్ధకములను నాలుగవస్థలందున నొకప్పుడైనను పారమార్థిక చింతకలిగి భగవద్భక్తియందు బుద్ధిపుట్టుటదుర్లభమైయున్నదఁట- ఏలాగుననగా.

శ్లో॥ బాలస్తావ త్క్రీడాసక్తః। స్తరుణస్తావ త్తరుణీసక్తః
వృద్ధస్తావ చ్చింతాసక్తః। పరే బ్రహ్మణి కోపి నసక్తః॥

అను శాస్త్రోక్తివలన నీదేహికి బాల్యావస్థయందు వేడుకార్థముగ నాటపాటల యందే బుద్ధి నాటుకొని యుండునట- యవ్వనంబందునో సదామదవతుల మదన కదనంబులందునసే యత్యంతానురాగ ముదయించి మైమఱచియుండునట- ఇఁకనుముది మినియంతమా పుత్రికళత్రాదులందలి తమిచే యయ్యోనాకడపటి పుత్రునకు వివాహము సేయనైతినే నాచిన్ని కుమార్తెను నత్తవారింటికి ంకను పంపలేదే నామనుమనికి విద్యాభ్యాసము జేయింపనాయొద్ద నిపుడు ధనములేదేయను నీమొదలుగాఁగలసంసారాపేక్షయందు మత్తుఁడై మిగుల మనోవ్యాకులత నొందుచుండునట- గాన మనుజునకొకప్పుడైనను పరమాత్మని మహిమను గొనియాడి కలిమాయలయందుండి యావలు వెడలుమార్గంబు కనుగొనుటకు స్మరణకు రాదట- కావుతో.

రాగము - బేహాగ్ - రూపకతాళము.

సత్పురులకుభువినిగాదు। మంత్రినెంచఁ బలుగాగరికుగా॥ సత్తు ॥సత్త మాదిగుణము లేని। శాశ్వతంబిహసౌఖ్యము నెడ॥ సత్తు॥ చిత్తజుని కేళీ రామరు। లెత్తియతితత్తరమున। చిత్తరులనలందవిలి। హత్తిమై చొత్తిగిలు॥ మత్తు॥ సర్వసముఁడై సగుణపరుఁడౌ। స్వస్వరూపములను వెలుఁగు। సర్వాత్ముని సచ్చరితము। సతతము నేయుగతులవినవి॥ మత్తు॥ దాసపోషకుఁడగుచు నెపుడు। దాసునిహృదయాంతరంగ। భూషణు డైనట్టియాత్ముడు। భాషునిముసవైరిగనవి॥ మత్తు॥ ... *

కాఁబట్టిమానవులు సాధారణముగా, మనోవాక్కాయములచే శ్రీమన్నారాయణుని ధ్యానభజనవందనాదిక్రియల నిర్వర్తించుటకు చిత్తమొప్పక తాపత్రయంబులనందరి జలకణమువలెతల్లడిల్లుచు నిహపరసౌఖ్యములకును, దూరముగాక చెడుదురట ఎలాగుననగా నొకగ్రామమునందొక పెద్దమనిషికలఁడు- అతనికిద్దఱుభార్యలు కలరు- ఇట్లుండ నాతనికి వృద్ధాప్యమువల్ల వెండ్రుకలు తెల్లఁబాఱుచుండ నాతని చిన్నభార్యవయసుది

గాన నెవఁడవయిన నన్ను జూచినప్పుడు నీవు గడ్డము నెరిసినవాఁడవు, నీవు చిన్నదానవని హేళనము చేతురను భీతిచే పెనిమిటి తనయొద్దకు జేరినప్పుడెల్ల నాతని తలలోని తెల్లని వెండ్రుకలనెల్ల యూడబీకుచుండునట. ఇంక పెద్దభార్యయు తన్ను జూచి యెవరయిన నీవు పెద్దదానవు, నీ పెనిమిటి చిన్నవాఁడని వచింతురను భయముచే భర్త తనయొద్దనున్నప్పుడాతని తలలోని నల్లని వెండ్రుకలన్నియు లాగివేయుచుండునట. ఈలాగున చిన్నభార్య తెల్లని వెండ్రుకలను పెద్దభార్య నల్లవెండ్రుకలను లాగివేయుచుండుటచే కొద్దికాలములో నా పెద్దమనిషి యొక్క శిరస్సు జుట్టు తీసివేసిన బెండకాయవలె నున్నగా నైనదట. ఆలాగుననే మానవు లిహసౌఖ్యములను నిశ్చయమని నమ్మి సంసారమను మహాకాంతారంబున గుప్రవర్తించుచు సౌఖ్యములననుభవించుటకు మారుగా నెక్కుడు సంకటములచే పరితాపమును బొందుచు తుదకు యిహపరసౌఖ్యములందలేక నశింతురట. గాబట్టి యిట్టుల చరించుమానవులు తాము నిజముగా మోసపోవు విధంబెట్టుల గ్రహింతురన గా.

శ్లో॥ మస్తకస్థాయినంమృత్యుం । యది పశ్యే దయంజనః ।
ఆహారోపి నరోచేత । కిము తాకార్యకారితా ॥

అను వాక్యోక్తివలన తన మస్తకమునందు గాచుకొనియుండు మృత్యువును కనుంగొన్నవారి కాహారము సహితము రుచింపక పోవుచుండగా నిక యిహలోకవ్యాపారములయందెట్లు బుద్ధి పోడమును. మఱియు,

శ్లో॥ నరకేపతితత్వమాపస్తు । యమేన పరిభాషితః ।
కింత్వయం నార్చితో దేవః । కేశవః క్లేశనాశనః ॥

అనునటుల యిహసుఖముల కాశించి యేలాగైనా స్త్రీలోలుపై ధనగర్వము వహించి [illegible] స్వేచ్ఛగా వర్తించుచు నుండువాని యమధర్మరాజు యమునిచే నేమి సమాధానము చెప్పవలయునో వాని నిపుడే యాలోచించిన యెడల నరకము లేని పుణ్యపాపముల [illegible] సన్నిధియే హితవడచుండును. గాబట్టి యిట్టి మదాంధత్వముచే నొడలెరుంగక చరించు మానవులు తాము [illegible] నేను పుణ్యములు చేసితినా, పాపము చేసితినా, [illegible] వంచింపవచ్చు [illegible] సమాధానం చెప్పదగునని [illegible] శ్రద్ధగ నాలోచించిన యెడల యిప్పుడు తాను మోసపోవు విధంబు దెలిసికొని [illegible] తెలంగున వారి మనస్సు పెద్దవడలలయందుండి [illegible] పదార్థములం దాగియుండుటకు సందియ మింతకయిన లేదు. మఱియు మనమింతగొప్పగ [illegible] దేహాస్థితి నాలోచించిన యెడ.

శ్లో॥ అమేధ్యపూర్ణే క్రిమిజాలసంకులే । స్వభావదుర్గంధమశౌచమధ్రువం
కళేబరం మూత్రపురీషభాజనం । రమంతిమూఢా న రమంతిపండితాః ॥

అను పండితోక్తివలన యమేధ్యముచే నిండి క్రిమిసముదాయముతోఁ గూడ సహింపఁగూడని దుర్గంధము నిండియుండు నీదేహమునుజూచి మూఢులు మోహావేశపరులై యిదిస్థిరమనినమ్మి మోసపోవుదురట గాని జ్ఞానులిది యస్థిరమని దెలిసి స్థిరమగు సిదేహాకైవల్యంబును జెందఁగోరుదురు. ప్రపంచమునందు జ్ఞానవేత్తలకును నజ్ఞానులకును భేదమేమనఁగా జ్ఞానులు సకలశాస్త్రములును చక్కగ పరిశోధించి యానందించి యానందమేతామయి నివురుగప్పిన నిప్పులవలె మిగుల శాంతమూర్తులై ప్రవర్తింతురు. అజ్ఞానులన్ననో యక్కడక్కడ కొన్నికొన్ని వాక్యములం జిలుకవలె నేర్చుకొని యుక్తాయుక్తజ్ఞానంబులేక తామే గొప్పపండితులమని మహాట్టహాసంబున విఱ్ఱవీగుచు లోకంబుచే నపహాస్యంబునకు బొల్పడుదురు. ఎట్లనగ నొకగ్రామమునందలి బ్రాహ్మణుఁడొకఁడు "శతశ్లోకేనపండితః" యనఁగా నూఱుశ్లోకములు తెలిసినవాఁడు పండితుఁడని కొందఱాడికొను వాక్యములనువిని తానొక పండితుఁడు గావలయునని నిశ్చయించియాచేరువ నున్నొక గ్రామమందుండు నొకపండితుని యొద్దకేగి వానివలన నూఱుశ్లోకములు నేర్చికొని గొప్పపండితుఁడ నయితినని యుప్పొంగి తనపాండిత్యమును తనమామగారికి చూపవలయునని యెంచి పింజనోవతియు బిళ్ళగోచియును వేలుంగి మిగుల నాడంబరమున నత్తవారింటికివచ్చుచుండ మార్గంబున నొకచోట గాడిదె యొకటి చచ్చిపడియుండ దానిని జూచినతోడనే యాబ్రాహ్మణుఁడు దానుపఠించిన నూఱుశ్లోకములలో నొకటియగు "అనాథప్రేతసంస్కారాత్కోటియజ్ఞఫలంలభేత్" అనఁగా దిక్కులేనిశవమును దహనము సేయుటవలన కోటియజ్ఞములఫలము లభించుననను వాక్యము జ్ఞప్తికిరాగా నతఁడు యీగాడిదెను దహనము సేయుటచే ననాయాసముగ మనకు లభించు నీపుణ్యము నేలపోగొట్టుకొనవలెనని తలచి యాచేరువ నగ్నిలేమిచే నగ్నియుండు మఱియొక చోటునకీ గాడిదెం గొంపోయి సంస్కరింతు నని నిశ్చయించి యాకళేబరమును తన తలపయి నిడికొని మోసికొని పోవుచు భారము మిక్కుటమగుట చేతను నడువలేక దాని నొకచోటం బడవయిచి యేమిసేతునని యాలోచింపుచుండ నింతలో "సర్వస్య గాత్రస్య శిరః ప్రధానం" అనఁగా దేహమందలి యవయవము లన్నిటిలో శిరస్సు ముఖ్యమను శ్లోకము స్ఫురణకురాగా నాగాడిదెతలను గోసికొనిపోయి దహనముచేసిన నాశవమునకు జేసినంత ఫలము లభించుచున్నదని యెంచి యొక త్రాటివట్టతో దాని శిరస్సును గోసి యాదుర్గంధద్రవము ముఖముపయి ధారగా ప్రవహింప నెత్తినబెట్టికొని కొంతదూరము నడచి యాదుర్గంధమునకు నసహ్యపడి దానిని భూమిపయిఁబెట్టివిచారించుచుండ నింతలో "సర్వేంద్రియాణాం నయనం ప్రధానమ్" అనఁగా యింద్రియము లన్నిఁటిలో నయనములు ప్రధానములు గాన వాటిని గొనిపోయినను జాలునని యెంచి యొకపుడకతో దానినేత్రముల రెంటిని బెరికికొని యరచేతఁ బెట్టికొని పోవుచు నగ్ని గాన్పింప మిగుల సంతసించి దాయంబోయి యందలి యొకకొఱవిం గొనియాచేరువ పొలమునందొక గడ్డివామిం జూచి కట్టెలకయి వసమేల శ్రమపడవలెనని యెంచి యరచేతినుండు నేత్రముల రెంటిని వామిపైఁబెట్టి యగ్ని ప్రజ్వరిల్లఁజేసి సంతసించు

చుండ నదియంతయు కాలి యారిపోవు సమయంబున నాపాలము కాపులుగని బ్రా
హ్మణునిబట్టుక తనకుజేసిన కీడునకై మిక్కుటముగ దండించి పిమ్మట "దండందశ
గుణంభవేత్" యనుశ్లోకమును జ్ఞప్తికిదెచ్చుకొని యిప్పుడు లన్ను దండించినను దీని ఫల
మత్తవారికిచ్చెదడ పదిరెట్లెక్కువుగ గాంన్పించునని ధ్యానించిరంకై యత్తవారింటికేం [illegible]
నచట నావడిలో నలుగురు పెద్దమనుష్యులతో గూర్చుని మామగారు [illegible] గారిని
జూచి వారితో తానును గలిసి కూర్చున్నయెడ తాను పండితుడనని [illegible]ము
వారికిం దెలియంజాలదని కిళికిళి నవ్వుచు [illegible] "ఉచ్ఛస్థానంతుపూజ్యతే" అనం
గా నున్నతాసనము పూజ్యంబను వాక్యమును దలంచి తాను పండితుండగుటచే నాచావడి
యందలి నాలుగు మూలలుగలయుంజూడ నందొకమూల పెడకలు గుండెగా బేర్చియుం
డ దానిపయి కూర్చుండుటకు నిశ్చయించి యాసనందోషైకి లంఘింప పట్టుసడలి యా
పడకలన్నియు పయిబడి భూమిపయిం బడిలేవ నింతలోనత్తగారు వెల్లుడు వచ్చెనని స్నానం
బునకు బిందెతో నీళ్లుదెచ్చి స్నానముచేయుడనివచింప నంత పెరటిలోనికింజని స్నా
నంబు జేయంబోవు సమయంబున "ఉత్తమం చనదీస్నానం" అనంగా నాయుమందు జల
ముస్నానమునకు శ్రేష్ఠంబను శ్లోకమును జ్ఞప్తికిందెచ్చుకొని [illegible] నీళ్ల నాచేయు
వమండేసి [illegible] "బ్రహ్మ" [illegible] నేటి
[illegible] స్నానమైన [illegible]
సమునకు బిలువ [illegible] పెట్టెసుండెడ
నదిమాచి తోడనే "అన్నార్తుడు [illegible]" [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

బంధువు లదిచూచి యీనష్టమంతయు నీదౌర్భాగ్య దామోదరునిదే నని వానిని మెత్తగ దన్ని యింతటి పండితుని మానవసమునిగా నుంచుట మంచిదికాదని యెంచి దేవత్వమిప్పించుటకై కాలుసేతులం గట్టి మిగులవేడుకతో నగ్నిహోత్రునకుఁ గానుకగా సమర్పించినారఁట కాఁబట్టి అజ్ఞానులన నిట్టివారు లోకమునందు వివేకము లేనివార లేపనిజేసినను తప్పక ముప్పు వాటిల్లును. కావున నీతుల లేనిపోని యాడంబరముల బెట్టికొని చెడుట కన్న నిశ్చలమయిన భక్తితో నాపుండరీకాక్షుని పదంబులు నమ్మనిడి.

రాగము-కన్నడ-ఆదితాళము.

సుమనసుజనశ్రీహరికసహాకే॥ సుమన ॥ హరికసహాగిరిధారిక సహాకే॥ సుమన ॥ సాధుసంగితసే సజ్జనసహాకార । సంపదసబహీయ శాశ్వతకహాకే ॥ సుమన ॥ భజరహాహరిహిందిన । పావనమూరత । బరసతలాగోయబయస్త్రీబాందదన ॥ సుమన ॥ సౌపురదాసప్రభు । సంద జీకేలాలాభల । దోషరహితసబ । సుఃఖనివాస ॥ సుమన ॥

ఈలాగున నరుల మిందరాగపుణవాళ్ళూ నీడి సుసంపన్నయుతులగుచు సదా యావాసుదేవుని ధ్యానించి గడతేరవలయునట్టి గతియు, సర్వశాస్త్రములప్రాప్తిగ జరిగి వారిలోనను సుజనులనియు, దుర్జనులనియును భేదము లవట. అందు సుజనులెట్టి వారనఁగా.

శ్లో॥ వాంఛా సజ్జనసంగతౌ పరగుణే ప్రీతిర్గురౌ నమ్రతా।
విద్యాయాం వ్యసనం స్వయోషితి రతిర్లోకాపవాదాద్భయం
భక్తిశ్శూలిని శక్తిరాత్మదమనే సంసర్గముక్తిః ఖలైః।
ఏతే యేషు వసంతి నిర్మలగుణాస్తేభ్యో మహద్భ్యో నమః॥

అనఁగా సజ్జనుల సాంగత్యమునం దాశయు, యితరుల గుణగణములయందు ప్రీతియు, గురునియందు భక్తియు, విద్యయందభిరుచియు, స్వస్త్రీసహవాసాదులయందు విముఖతయు, లోకాపవాదమునకు వెరచి యుండుటయు, దైవమునందు భక్తియు, సామాజనులదుష్టంబు మనుష్యులసాంగత్యమునం జేరమియు, నీమొదలు గాఁగలసుగుణముల కాటపట్టయి సజ్జనులు బ్రతికెదరు. ఇఁక దుర్జనులన్ననో.

శ్లో॥ అకరుణత్వమకారణవిగ్రహః పరధనే పరయోషితి చ స్పృహా
సుజనబంధుజనేష్వసహిష్ణుతా ప్రకృతిసిద్ధమిదం హి దురాత్మనాం॥

అనఁగా కారణములేని జనులతో కలహముఁయు, కనికరమనునది లేకయున్న తెరుండుటయు, పరధనపరనారులయం దతిమోహము, బంధువులను సాధుజనులను జూచి సహింపలేకుండుటయు నీమొదలుగాఁగల దుర్గుణములు దుష్టనికరముల సదా యాశ్రయించియుండునఁట, కాఁబట్టి.

శ్లో॥ దుర్జనః పరిహర్తవ్యో విద్యయాలంకృతోపిసన్।
మణినా భూషితస్సర్పః కిమసౌ న భయంకరః॥

అను వార్యోక్తివలన గనికోటి ప్రకాశమానంబైన వజ్రమును మస్తకంబునంగల పన్నగంబును జూచి నను శౌవజ్రంబునకై గాని సేతుల నెక్కుడుంగురో యేతుల దుర్జనుండెంత విద్వాంసుండైనను నెంత ధనవంతుడయినను మానవులు వాని సాంగత్యమును వర్జింపవలయునంట. అటులొనర్పని యెడ నవశ్యము హానిఁ జెందుదురు. ఎట్లనఁ నొకదేశపు రాజు భయంకరమగు నొకవ్యాధివలన మిగుల బాధ నొందుచుండ నకారోగ్యమిమ్మనలేని కష్టావస్థయందున్నందున నారోగ్యమొసంగ నా రాజ్యమందు వైద్యశాస్త్రమందు మిగుల నిపుణతగల యొక భిషగ్వరుండు రాజుం జేరి దేవా! నేమిందు దినంబుల లోన తమ వ్యాధిని గూర్పుమాపెదనని ప్రతిజ్ఞజేసి గనయౌషధశక్తివలన నటులనే గావింప రాజుత్సాహంగ మితిలేని బహుమానములచే ప్రతిదినము సంపదనొసంగుచుండ నొకనాడా వైద్యుఁడు ప్రసంగవశంబున రాజుతో తన సామర్థ్యంబు చెప్పుచు తానొక మానవుని కీయిడి జైపైచి యామనిషిచే మాత్రాభక్షణమున వసింప గుర్రముండగు నారాజు తానావేళకు జూపుమని వైద్యునితో నంచిన నసామర్థ్యంబున జూడ నాదునంబు మిగుల నాతురపడుచున్నయది, వేరొకమానవుని తెచ్చి నోట్టుటకన్న నీతల నరుకుట యాలోచింపదగు. నిపావిగ్రీయుము జూపుటకు వలయు సాధనములు సమకూర్చినను, వైద్యుండు కషాయంబు సంగ్రహించుటకు గానంబు జూచి హా! తానొర్తమా, నేఁజేసిన యుపకారమునకు కృతజ్ఞుండవై నుబకు నా ప్రాణంబులం దీయదలంచుట న్యాయమా, నే పాపంబేమి, దుష్టులవలన బహుమతులుంగని మరల వారునని యెదురుచూచు నాయమానుషికమ్మాయి నీపాపంబెంతయని గుణింపుము యనుచుండెను. తను నేమి యపకారము చేసితిని? నా ప్రక్కకొచ్చిన వ్యాధిని ... పతికాగున నాదోచింపుము నిర్లక్ష్యముగా నన్ను దండించిన దుర్గతిచెందు మిమ్ము నారాయణుఁడే కాచునని యా విషముగా నెంతఁ బ్రార్థించినను, యారాజు వైద్యునిచే నారంభంటలు జనికెరావు నిప్రాణంబులు బోయినను నేనా కుచిత్రము జూడవలయునని పలించి భటులతో వీనిం దెగ వ్రేయుడని నాతండు సేయుచున్నదియేగ మనంబున నీలుండు దగుటచే మిగుల బహుమతులఁ జెందకమ్ము నా పేదరశచే నిట్టి యిక్కట్టు దెచ్చిపెట్టుకొంటి. ఆహా! యెంత యధికుండైన వానియోగ్యతను పరిశీలింపక నీచనియామకమే నాకుం జేకూరదగదను మతిమంతుల వాక్యంబు తప్పదు సాక్ష్యం బిచ్చుచున్నదని మిగుల చింతించుచు మంచిరి రాజుప్రాణముల నేకొనియునని యూసగంధ్రినింజూచి స్వామీ! సేవలయు వస్తువులం దెచ్చుటకై మా గృహంబునకుం బోయెద నెలవొసంగుడని రాజుంగేకరించి తనభటులతో గొందఱిని వానివెంట బంప నాతండు గృహంబుఁ జేరి చేయవలయు కార్యములన్నియు నొనర్చి భటులు తన్నుఁ గొందఱు బెట్టు నాస్థానంబుఁ జేరి తాదెచ్చిన యొక పుస్తకము రాజుచేతికిచ్చి, స్వామీ, నాకిల దెలిసినదంతయు నీపుస్తకమును

దెరచి యందు పదియారక పుటయందుండెడి ప్రశ్నలన్నడిగితిరేని నాతల మీా ప్రశ్నల కు సమాధానము చెప్పునను ... నింటిలోని ... చేయుమన నావైద్యుండు ... సేసిన యుష ... మిమ్ము ... మాకు సూచింపవు. ... ప్రశ్నల ... ప్రశ్నల దుగుటచే ... పుటలన్నియు నొకదాని నొకటి ... సేవింప ... వైద్యుఁడే ... పుట ... గోచరింప ... వారి గుణాతి శయములను ... మా ... యుక్తా ... వను ... చేసిమి ...

శ్లో॥ ... పాప ... చేత॥ ... పురాణా॥

అను ... ముకున ... బోధనలేవి ... కొనుము. ... యుండు ... గా జేయుము. ... సాధుజన స్నేహము సకలార్థముల ... టి.

... అవతారము.

సజ్జనులను ... సజ్జ॥ ... యునరా॥ సజ్జ॥ సాధుసాంగత్య ... బోధన లేవిరా॥ ... బుద్ధిని ... సజ్జ॥ ... భువి॥ ... యలబడి ... సజ్జ॥ ... కలియున రా॥ ... సజ్జ॥

... నెల్లప్పుడు సజ్జన స్నేహము కయి ప్రయత్నించ వలయునటు, కావున,

శ్లో॥ త్యజ దుర్జనసంసర్గం। భజ సాధుసమాగమం।
కురు పుణ్య మహోరాత్రం। స్మర నిత్య మనిత్యతాం॥

అనుచితాని దుష్టుల స్నేహమును [illegible] సుజనుల స్నేహమును గోరుదము, దుష్ట [illegible] శాస్త్ర [illegible] ధర్మములు [illegible] నమ్మి [illegible] [illegible] తాము [illegible] [illegible] ముందు [illegible] పోవు [illegible]

శ్లో॥ [illegible]

[illegible] ॥

[illegible]

శ్లో॥ [illegible] ।

[illegible] ॥

[illegible]

నీవు నీతలిదండ్రులకుఁ గలుగక పూర్వ మెవ్వఁడవు, నీతలిదండ్రు లెవరినుండి వచ్చిరి. కావున నీతీరుగ నెవ్వఁ డెఱుఁగక యుత్పత్తినాశనములఁ బొందుచు కుమ్మరివాని చక్రమువలె దిరుగుచుండు నీమాయా ప్రపంచమును విచారింప మిగుల నాశ్చర్యకరముగ నుండునఁట మఱియు నీజీవుఁడీదేహంబును విడిచిన తోడుతనే పల్లములయందుండు వర్షజలమును సూర్యుఁడు తన కిరణములచే పీల్చినట్లు కాలస్వరూపం బయిన భాస్కరుఁడు సకలభూతములందలి జీవరసము నాకర్షించుచు నుండ నీజీవుండు సూర్యకిరణముల యందు మిళితుండయి పిదప వాయుమండలంబున నేకంబయి వర్షధారల మూలంబున భూమిపయి సస్యంబునం జేరి పూర్వసంచితార్థఫలంబుచే నాహారరూపంబునఁ బురుషుని గర్భంబునం జొచ్చి పరిపక్వమయిన పాలలో మీఁగడ తేలినభంగి జఠరాగ్నిచే బిందురూపంబునఁ బురుషుని తనువు సొచ్చి పిమ్మట రేతోమార్గంబున స్త్రీల గర్భగోళంబు సొచ్చి పిండరూపంబు గయికొని మలమూత్రసంయుతం బయిన గర్భనరకం బనుభవించుచు పిదప శిశురూపంబున జన్మించి యజ్ఞానావస్థచేఁ బెక్కుదుఃఖములఁ జెందుచు వాత పిత్త శ్లేష్మాదులవలన నెన్ని కష్టములు ననుభవించి అట్టిట్టుపడి పడి తుదకు యౌవనావస్థత్వముచేఁ గన్ను మిన్ను గానక మిక్కిలి గర్వించి భగవన్నామస్మరణ లేక స్త్రీల వలలం దగిలి యెక్కుడగు మోహంబున ప్రపంచ సౌఖ్యములే నిజమని నమ్మి యగ్నింబడి నశించు శలభంబునాడ్కి జెడిసి పిదప నరకకింకరుల క్రూరయాతనల పాలగుచుండునఁట. మఱియు "తమోద్వారం నరాణాం స్త్రీసంగం" అను ఋషభదేవుని నీతిచే స్త్రీసంగమంబున కాసించువారే తమోద్వారంబున కాలిడునటుల సూచించుచున్నది, కావున నట్టి స్త్రీలయందలి మోహవశులై యనేకులు చెడియున్నారఁట. వారెవ్వరనఁగా? కైకకయి దశరథుండును అహల్యకయి యింద్రుండును, ద్రౌపదికయి కీచకుండును, సీతకయి రావణుండును, తిలోత్తమకయి సుందోపసుందులును, మేనకకయి విశ్వామిత్రుండును, శర్మిష్ఠకయి యయాతియు, తారకయి చంద్రుండును, మాంధాతృపుత్రికలకయి సౌభరియు, శచీదేవికయి నహుషుండును, యూర్వశికయి పురూరవుండును, సునీతికయి యుత్తానపాదుండును, ఋషిపత్నులకయి యగ్నిదేవుండును, ప్రమ్లోచనకయి కండుమహర్షియు, సతీదేవికయి శంకరుండును, చిత్రాంగికయి రాజరాజనరేంద్రుండును, వాసవకన్యకకయి విష్ణువర్ధనుండును, మఱియు నిక్కాలంబున పెక్కువనితలచే ననేకులు కామరోగపీడితులయి నశించినారఁట. కాఁబట్టి.

క॥ తనుదలచినఁ బరితాపము । గనుఁగొనఁ జిత్తభ్రమంబు. గను
వేడుకము । ట్టిన మోహంబు నొసఁగును । వనిత దయిత యనుచుఁ బలుక -
వచ్చునె ధాత్రిన్ ॥

అనఁగాఁ దలఁచిన మాత్రమునఁ బరితాపమును, చూచినతోడుతఁ జిత్తవికారమును, యంటుటచే మోహాతిశయంబు నొసఁగెడు వనితను ప్రాణేశ్వరియని బలుకుట బహుచిత్రముగా నున్నదఁట. మఱియు,

తే॥ లలితమగుచుంట్రెలీలలీ లాంతుపలకు। సహజమదియూషఁజను
నకు-సందడించు। బద్దికరాగనిరమస్వా- భావికంబు। తేటపని లేక
దానిలోఁ దిరుగుచుండు॥ ... ...

అను వార్యోక్తిచేఁ దానిని పుష్పమునకు మరందము గలిగి యుండుట సహజ
మయియున్నను తుమ్మెద పనిలేక యాపుష్పమునకేఁ క్రమించి యెటుల తిరుగుచుండునో
యాలాగుననే యొప్పిదమయిన శృంగారకళలు స్త్రీకి గలిగియుండుట సహజమయియు
న్నను మూఢులాలీలకు సంతసించి యుల్లసముతో వారి వెనువెంట దగిలి తాము ముకు
లింపనందుండు తుమ్మెదలెటుల విలవిల దన్నిడుచుండునో యాలాగున మానవులు
మోహాంబను కాలాగ్నిం బడి వృథాగా నశించుచున్నారట. కావున నిటుల వ్యర్థంబుగా
గాసిజెందుటకన్న నొకసారి యాపురుషోత్తముండగు పరమాత్ముని నిండుభక్తితో మ
నంబున నిడుకొని.

రాగము_బిహాఖ్ — తాళము ఆదితాళము.

సమయము రారా। సరసిజనయనా ॥సమ॥ కమనీయసస్ని
తాననవారా। ఆశ్రితశుభకరనామకమలనయనా ॥సమ॥ రాజమనోజ
విరాజసుపురాణా। దారాసుఖసారా రాజితరాగా ॥సమ॥ శ్రీపతిహృద
యసరసిజవిహార। దాసార్తిహరణా దాసవినాశా॥ సమ॥

కావున స్త్రీలవలనంటగిలి పెద్దలు నశించుచున్నారని తెలిసికొని నానా
పరితాపముల జేయుచు నారదాదిముని సంఘముల కనిపెట్టుట. అంతియేగాక, "అజ్ఞానసంభూత
మోహాయ। వినాశాయ కారణ" మనునీతిచే నజ్ఞానముతో నలిగిన యట్టిదే ప్ర
పంచమునఁదిలి మోహమునకు లోనై యుండి శాస్త్రములు వేయి లోకపు నతులు
వేశ్యాంగనలమాయలంబడి నశించుచున్నారు. కావున వేశ్యాంగనలు వలదనుటే వారగనగా.

శ్లో॥ పితామహాసులీను సుదాంలీచపిత్త సంగం। స్వభావసుయుంజీత పురుషం
నఖిలవిశ్వసంయ। తస్మాత్ప్రసన్నగుణసీసమున్వితే। వేశ్యా
స్త్రీభాసుమనా ఇన నశ్యయాః॥

అనఁగా వేశ్యలు ధనమిమిత్తమున నే నవ్వుచున్నారు గనుక యేడ్చుచు
న్నారు. మతియుఁ బురుషుని నమ్మించుచున్నారు కాని తాముగా బురుషుని
నమ్మరు. కావున కులశీలములుగల పురుషుడు వేశ్యలను శ్మశానమునందుండియున్న పు
ష్పములవలె త్యజించవలయునని వ్యాసకపిలుల వైశంపాయనుడు నచెప్పిచే
వచింపఁబడి యున్నది. కావున వైరాగ్యవంతుఁడయిన పురుషుండు "పరోపకారార్థ
మిదంశరీరం" అనునీతిచే పరోపకారము కొఱకు నానాకర్మములు మొదలుగాఁగల కా
ర్యములు సేయుచు యుక్తశ్రద్ధుఁడయి మోక్షమును పొందవలయునట గాని ధన ధన

మంతయు దుష్కార్యములకయి వ్యయపరచుచు, సీ॥ ఈడిగెముత్తికి జోడుకాలువలిస్తి కొరవగంగికి జరీకోకలిస్తి। పోచీలుగొకలి పుల్లిచేతులకేస్తి దానితల్లికి సూరుధారబోస్తి కడియాలు బెజవాడ కనికికిదరిసిస్తి పోగులుగోసంగిపోలికిస్తి। దాసరచ్చికిదేవతార్చన లమ్మిస్తి గుత్తాన్ని యుప్పరకొండికిస్తి॥ యనియీలాగున దనఘనతను దెల్పుచుండునట. ఏమానవుఁడయిన ధనమును దానధర్మములు మొదలగు సద్వినియోగము సేయక దుర్వినియోగ పరచుచున్నాఁడో వానియైశ్వర్యమంతయు నేనుఁగుమ్రింగిన వెలగపండులోని గుజ్జువలె హరించిపోవునఁట. ఏలయనఁగా.

శ్లో॥ చత్వారో విత్తదాయాదాః। ధర్మభూపాగ్నితస్కరాః।
జ్యేష్ఠభ్రాతావమానేన। త్రయః కుప్యంతి సోదరాః॥

అనఁగా ద్రవ్యమును పంచుకొనుటకు నలుగురు దాయాదులు గలరఁట. వారిలో మొదటివాఁడు ధర్మము, రెండవవాఁడు రాజు, మూఁడవవాఁడగ్ని, నాలవవాఁడు తస్కరుఁడు. ఇందు ధనమునకు మొదటివాని భాగమీయక ధర్మమను జ్యేష్ఠుని నవమానపరచినయెడ తక్కిన ముగ్గురు సోదరులు అనయున్నదు గలిగిన యవమానమునకు మిగుల నాగ్రహమును జెంది యాధనమంతయు నాశముచేయుదురఁట. ఎటులనన, ఒక గ్రామమునందు మిగుల ధనవంతుఁడొకఁడు గలఁడు. ఆతఁడు మిగులలోభియయి నోటికంపుగా పసులమువయి సేయక గోనెముద్ద నక్క వలె నెల్లప్పుడు ధనమును గనిపెట్టుకొని యుండును. ఇట్లుండ నాధనము నపహరింపుటకయి యొక తస్కరుఁడు పెక్కుదినంబులు వేచియుండియు సమయము చిక్కనందుచే తుదకు వేసారి యేకాకయుపాయమును బన్ని నాటిరేయందున శ్మశానంబునకుం జని యప్పుడే పూడ్పంబడిన యొక శిశుకళేబర మెత్తికొని సూర్యోదయమ్మునంచినతరువాత యాధనవంతుఁడు గమాలోభియని యెఱిఁగిన వాఁడగుటచే నిచ్చగానిచ్చినవాఁడు గ్రహంబున కుంజని నడవలో నిలువఁబడి మహాప్రభో? పసిబాలుఁడు కొంచమన్నము పెట్టించుమడీ యని యడుగ లోభియగు నాధనవంతుఁడు మాయింట నన్నములేదు, గిన్నము లేదు. వచ్చిన దారిబట్టి పోలిపో యనిన నప్పుడా టక్కరి కొక్కెగయాగు నాచోరుండు వానిం జూచి స్వామీ యీబాలుండు మిగుల నాకలిచేత డస్సియున్నవాఁడు. కావున కొంచెమన్నముం బెట్టి యీప్రాణమును గట్టుకొండని మిగుల పీడింప ధనవంతుఁడాగ్రహంబున నొక బడితెంగొని యాటక్కరి బిడ్డగానిఁగొట్ట వాఁడా శవమును నేలంబడవయిచి నాపిన్నవాని నీవు హతము కొట్టి చంపెనని మిగుల నార్భాటముతో గోడనము సేయ రాజభటులు జేరి వృత్తాంతంబంతయు చోరునివలన విని తేనెకుండకు జిల్లి పడెను గాన ధనము గణింపనిదే సంచినయ్యమని యాధనవంతునిం బట్టికొని పెడరెక్కలు విరచికట్టి చెరసాలకుం గొంపోయి యెవరికి చిక్కని ధనమును వారుసంగ్రహింప నాచోరుండా రాత్రి యాతని గృహమునం బ్రవేశించి మునుపటివలె తనకు నిర్బంధము లేక పోవుటచే వాఁడా మిగిలిన ధనమంతయు హరింప మరునాఁడు రాజాధికారుని బిలువనంపి విచారించి సాక్ష్యము లేక పోవుటచే నరహత్యను చే

సిన నేరముకుగాను వానిని తనరాజ్యమునుండి వెళ్ళగొట్టినాఁడఁట కాబట్టి మానవున కెంత ధనాధికారమున్నను, భూతదయగలిగి పరోపకార ప్రవర్తనయందు బుద్ధిని నిలుపవలసినదఁట, యెందు చేతననఁగా.

శ్లో॥ కోధర్మో భూతదయా। కింసౌఖ్యం నిత్య మరోగితాజగతి।
కస్స్నేహా స్సద్భావయః। కింపాండిత్య న్న పరిచ్ఛేదకః॥

అనునార్యోక్తి వలన భూతదయలేనిధర్మమును, సదా రోగపీడితుని సౌఖ్యములును, సద్భావములేని స్నేహితుఁడు పరిచ్ఛేదముం దెలియని పాండిత్యమును యేలాగున నిష్ప్రయోజనములో యాలాగుననే ధనముగలిగియు దాని వినియోగము దెలియకుండుట యాలాగుననే నిష్ప్రయోజనమైయున్నదఁట. కావున మానవుఁడీ ప్రపంచమునందు జన్మించినందు కేలాగుననడచుకోవలెననఁగా, శ్లో॥ అమానిత్వ మదంభిత్వ। మహింసా క్షాంతిరార్జవం। ఆచార్యోపాసనం శౌచం। స్థైర్యమాత్మవినిగ్రహః। ఇంద్రియార్థేషు వైరాగ్య। మనహంకార ఏవచ। జన్మమృత్యుజరావ్యాధి। దుఃఖదోషానుదర్శనం। అసక్తిరనభిష్వంగః। పుత్రదారగృహాదిషు। నిత్యంచసమచిత్తత్వ।మిష్టానిష్టోపపత్తిషు। మైనాప్యనన్యయోగేనభక్తిరవ్యభిచారిణీ। వివిక్తదేశసేవిత్వ। మరతిర్జనసంసది। అధ్యాత్మజ్ఞాననిత్యత్వం। తత్వజ్ఞానార్థదర్శనం ఏతద్జ్ఞానమితిప్రోక్త। మజ్ఞానంయదతోన్యథా। అనఁగా ధనధాన్య సంపత్తిచే గొప్పవాఁడని తలఁప కుండుటయు, డంబము లేకయుండుటయు జీవహింస నిషేధించుటయు, త్రికరణశుద్ధిగలిగి యుండుటయు, గురువునందుభక్తియు సదాశుచిత్వము సత్యనిష్ఠయందుచలింపమి, మనస్సునిగ్రహించుట ఇంద్రియసుఖములందు ప్రీతిలేకయుండుట అహంకారమణచుట, జనన మరణ వార్ధక్యవ్యాధి దుఃఖములకు వగవకుండుట, ఇహసౌఖ్యములకై యాసపడకయుండుట, కలిమిలేములయందు సమచిత్తము, దైవమునందు భక్తి, తత్వజ్ఞానార్థ మెఱుఁగుటయందు నిచ్ఛ, యీమొదలుగాఁగల జ్ఞానమార్గ మవలంబించుచు, శ్లో॥ యశ్శాస్త్రవిధి ముత్సృజ్య వర్తతే కామకారతః। నససిద్ధిమవాప్నోతి। నసుఖంనపరాంగతిం॥ యను నీతిశాస్త్రవిధి ననుసరింపక స్వేచ్ఛగా వర్తించువానికి సుఖమును పరమగతియులేదు గాన శాస్త్రములయందుదహరింపఁబడినరీతి ననుసరించుచు సదా భగవద్భక్తులతోఁ గూడికొని.

రాగము-ఫరజు-చాపుతాళము.

రఘునందన శ్రీరామ కృపాకరే॥రఘు॥ రామకృపాకర మేఘశ్యామాకృపాకరే॥రఘు॥ తాటకిభంజన దశకంఠవిదళనే। ఘూంకారమృగ మారీచహరణజయా॥ రఘు॥ సాటోపసమిద్భీమా మునిజన। కామాశ్రితజనధామా నిర్మలనామా॥ రఘు॥ సుగ్రీవాంగదస్మరఘువనామా సువ్రితసాపర పోషా పరంధామా॥ రఘు॥ ... ...

ఈలాగున నాపరాత్పరుండగు శ్రీరామచంద్రుని సేవింపవలసినదంట. ఇట్లు భగవద్భక్తులతో చెలిమి సేయుచు నా వైకుంఠవాసునిం బొగడుట వలన నేమి లాభమనఁగా.

శ్లో॥ తమో బాహ్యాపినశ్యేత్తు। పావకాదిత్యసన్నిధౌ।
బాహ్యమభ్యంతరంచైవ। విష్ణుభక్తాగ్రసన్నిధౌ॥

అను పండితోక్తి వలన సూర్యాగ్నుల వెలుఁగుచే వెలుపలి చీకటి మాత్రము వీడునటుఁగాని విష్ణుభక్తులచే సూర్యాగ్నులవలన నాస్తికస్నేహముచేఁ గలుగు వెలుపలి చీకటియుఁ, గామక్రోధాదులచేఁ గలుగు లోచీకటియు నావరూప రహితమయి పోవుచున్నదట- కాబట్టి యట్టి పరమాత్మస్వరూపులగు విష్ణుభక్తులు తటస్థించిన కోరి భజింపనేరక వారిపైవేషములు బాగుగనుండలేదని యసహ్యపడి లోపల పసలేని మోసగాండ్ర పైవేషములకు సంతోషించి వారిని నియమయిన భక్తులుగా నెంచి యనేకులు మోసపోదురంట- ఏలాగనఁగా నొక గొప్పయుద్యోగస్థు డాడంబరముతోఁ జరించు నొక స్వాములవారికిని తనయింటికి భిక్షకుం దెచ్చి యానాడు మిగుల తృప్తిగా భోజనమిడిన తరువాత నద్ధ్యాహ్నసమయమందు స్వాములవారు పండ్రెండి యుండఁగా నా యుద్యోగస్థుఁ డాయనయొద్దఁ జేరి స్వామీ కొంత సేపు భగవద్గీతలు పారాయణ సేయింపుమనఁగా నాస్వాములవారు భగవద్గీతలనగా నే యనియేమో మఘుగ భక్ష్యములనుకొని బొజ్జతడివికొనుచు నాయుద్యోగస్థునిఁజూచి మీరు దివాణకు బెట్టినభక్ష్యములచేతనే నాకు యూపిరి తిరుగకున్నది గాఁబట్టి యిప్పుడవి పుచ్చుకోలేనండి యని చెప్పినాఁడఁట- కావున జనులను మోసపుచ్చి ధనము గడించుటకై యనేకులీలాగున మాయావేషములు ధరించి చరించుచుందురఁట, కావున-

శ్లో॥ స్వపచోపి మహీపాలాత్। విష్ణుభక్తో ద్విజాధికః।
విష్ణుభక్తివిహీనస్తు। యతిశ్చ శ్వపచాధమః॥

అను వాక్యార్థము వలన భగవద్భక్తిలేని యతికన్న మతను జ్ఞానముతో భగవంతుని భజించు చండాలుఁడే యుత్తముఁడఁట. మూఢులగు మానవులు మాయవేషగాండ్రను పరమభక్తులని భావించి మనపుడు బుద్ధిమంతులు వారిం జేరి హితముఁ జెప్పిన నామాటలు వెడచెవిం బెట్టుదురఁట- ఏలాగనఁగ, ఒక గ్రామములో కొండారెడ్డి యను నొకధనవంతుఁడు గలఁడు. అతఁడు మూర్ఖుఁడును, పరసుఁడు గాక పోవుటచే నతని నేలాగున నయిన మాయచే లాలించి ధనముఁ గైకొన నెంచి పొట్టపోడిచిన నక్షరము దెలియని యొక బ్రాహ్మణుఁ డాతనిం జేరి, మహాప్రభో! రెడ్డిగారూ, లక్ష గంటాలకు కవనము చెప్పె కవీశ్వరుఁడను వచ్చినాను. నాకవనము చిత్తగించవలెనని పెద్దగొంతుతో తాను చిన్నతనమున నేర్చుకొన్న పద్యములలో నొకటగు,

సీ॥ కమలాక్షునర్చించు కరములు కరములు శ్రీనాథువర్ణించు కొండారెడ్డి॥ సురరక్షకుని జూచు మాముఖ్యలు జూప్యలు భుజవైరిదగిలిన కొండారెడ్డి। భగవంతు వలగొనుపద

ములుపదములు పురుషోత్తమునిమీఁదికొండరెడ్డి । విష్ణునాకర్షించు వీనులు వీనులు శేషశాయికిమ్రొక్కు కొండరెడ్డి। దేవదేవునిఁజింతించు కొండరెడ్డి। చక్రహస్తునిఁబ్రకటించు కొండరెడ్డి। కుంభినీధవుఁజెప్పెడి కొండరెడ్డి । తండ్రిహరిఁజేరుమనియెడి కొండరెడ్డి॥ అని యీలాగున జదువువఱకు కొండరెడ్డికి పరిమితములయిన యానంద ముద్భవించి "అబ్బో, అబ్బో, ఎంతకవీసుఁడు! యెంతకవీసుఁడు! పద్దెమంతా నాపేరే బెట్టి సగివించు, ఇతనికేమి బగుమానమిచ్చినా చాల"దని మెచ్చుకొనుచు, బంగారపు మురుగులజత బహుమతిజేసి, "యిదుగో నండీ శాస్తుల్లుగారూ నేనీపూళ్ళో సంగాచేసె వీరికు నాలుగు దెబ్బలు ముట్టచెప్పుతాను గానిమాగచ్చసావడియొద్ద రామాయణ పురాండం సెప్పండి", యని యడుగ నాబ్రాహ్మణుఁడు మిగుల సంతోషించి రామాయణ మొకదానిఁ గొని కథాసరళిఁ దెలిసినవాఁడగుటచే తనకుఁ దోచిన యర్థమును పెద్దపెద్ద రాగములతోఁ జెప్పుచు "సాలిజాండ్రి సభామధ్యేసాంతానిః పండితోత్తమ" యనులాగున నామూర్ఖులలో తానొక పండితుఁడై ధనము గణించుచు కాలము వెళ్ళబుచ్చుచుండ, ఒకనాఁడా గ్రామమునకు షట్శాస్త్రములు గుఱిగిన మంచి లక్షణవేత్తయైన పండితుండొకఁడు చేరి నాటిసాయంతనమున పురాణము చెప్పు స్థలమునం బ్రవేశించి వినుచుండ నాపురాణము చెప్పు బ్రాహ్మణుఁడు 'రామోలక్ష్మణః సుగ్రీవీత్' యను శ్లోకముఁ జదివి, రామః— రాముఁడును, లక్ష్మణః=లక్ష్మణుఁడును, "సుగ్రీవీత్' అబ్బో యిక్కడనే పెనుమంచ్చరం వచ్చింది "వీలస్యదీక్షస్య వాలస్య హనుమంతి యుగ్యమః॥ కాంపెట్టిహనుమంతుడును యీమూగ్గురు లంకకు వెళ్ళినారని చెప్పినాడఁట ఇంతలో నచ్చట నుండు గ్రాత్తపండితుఁడాపౌరాణికుని పాండిత్యమును గ్రహించి యాతనిఁజూచి 'సం' యను ప్రశ్నజేసినాఁడఁట. అతం డీప్రశ్న యడిగినతోడనే యచ్చట కూర్చున్నయందరు ముఖములనులంది యొకరికొకరు "వుండండోసి, పంతుల్లకు పంతుల్లకు పోరాటం గొడుతుంది, మనయ్యోరు గెలుస్తాడో సోడిపోతాడో యని" యేకధ్యానముతో నూరక చూస్తుకొని యూరకుండ పురాణపు బ్రాహ్మణుఁడీసంగతిని గ్రహించి మనంబున నేనిప్పుడు మాహోపాయముం జెప్పి యితనికి సమాధానంబు చెప్పకపోతినా యిఁకమీఁదట నాకు ట్టుబట్టలు దొరకవు. అంతట నేను వెకువగానున్న సంగతి నితనికి తెల్పిన వెనుకవెళ్ళుట తటస్థించునని నిశ్చయించి యాపండితుని ముఖము చూచి సహోద్ఘాసముతో

కిం లేదు. కం లేదు, గూట్లో వుంచవ్, విత్తులు పంగుమ్, పంటసల్లుంచయి లేద్దుకోమ్, యెమ్మోమ్ముతో కండమ్, యిక పోమ్, ఘుంఘుం యనిబల్కెను, నాపండితుఁడు తెల్లపోయి వూరుకుండ నాసభవారందరు ఛళ్ళే, మాబాపనాయన యన్నిగ్రంథాలు తెలిసెనో ఒక్కమాటకు పటపటమని పదిమాటలు చెప్పినాఁడని పొగడుచు గొనరుండ నాపండితుఁడు యిఁక సనపాండిత్యం మూర్ఖులయందు చెల్లదని యొకనిట్టూర్పు విడిచి వనిలేచి పురాణపు బ్రాహ్మణుని జూచి అయ్యా ? తమ పాండిత్యమునకు మిగుల సంత

సించితి, నీకు సెలవు బుచ్చుకొనియెద, స్వామీ నమస్కారమ్ అని వచించి నాఁడట పురాణపు బ్రాహ్మణుఁడు తన దెబ్బకడలి యాపండితుఁడు పారిపోవుచున్నాఁడని యెంచియింకను బెదరింప నుద్దేశించి యతనితో “ నమస్కారములేదు. గిమస్కారంలేదుఁవున్నవారికి నమస్కారం, యీసభలో మాకు సంస్కారం మాశత్రువులకు తుస్కారం, మెదిలినవారి తిరస్కారం. నోరెత్తిన బహిష్కారం, యింతపట్టుకు పరిష్కారం,యికను లేచిపోవుట నీకు యశస్కారం. అనియీలాగున మహాధాటిగా బల్కినాఁడట. ఎప్పుడైతే పురాణపుబ్రాహ్మణుఁ డింత ధాటిగాయాడించినాఁడో వినువారందఱుమహాశ్చర్యముతో ముక్కున వ్రేలిడి జూచుచుండ పండితుఁ డిఁక మాటలతోఁ బనిలేదని యెంచి త్వరగా పురాణపు బ్రాహ్మణునిచుట్టు ప్రదక్షిణముంజేసిసాష్టాంగనమస్కారమొనర్చి స్వామీ, సాహితీ పటిమయందు తమరు చతుర్ముఖ, షణ్ముఖ, సహస్రముఖులను మీఱి యున్నారు. గాన తమ రోమ మొకటి నాశిరమున ధరించితినేని నాజన్మ పావనంబగునని వచించి పురాణపు బ్రాహ్మణుని జుట్టులోని వెండ్రుక నొకదానిని లాగి తన నెత్తిన బెట్టుకొనువఱకు నచ్చట నుండు జనులందరు నంత పెద్దపండితుఁడేమనయ్యావార వెండ్రుక నెత్తిన బెట్టుకొన మనమేల నాలాగునజేయగూడదనివక్కరొక్కరలేచి యాతని నెత్తిమీది నాలుగుపోచలు బీకుచు, పురాణపు బ్రాహ్మణునితలబట్టనెత్తియయ్యేలాగున జేసినారఁట. ఆబాధకు తాళలేక పురాణపుబ్రాహ్మణుఁడు తనశిరమంతయు రక్తము గ్రమ్మనచ్చోట నిలువక పాఱిపోయినాఁడట. కావున తాము బట్టిన కుందేటికి మూఁడేకాళ్ళని వాదించుమూర్ఖులు జ్ఞానులు సెప్పుహితవచనంబులు తమచెవి కెక్కనివ్వరఁట.

శ్లో॥ శక్యో వారయితుం జలేన హుతభుక్ ఛత్త్రేణ సూర్యాతపో।
నాగేంద్రో నిశితాంకుశేన సమదో దండేన గోగార్దభః।
వ్యాధి ర్భేషజసంగ్రహైశ్చ వివిధై ర్మంత్రప్రయోగై ర్విషం।
సర్వస్యౌషధమస్తి శాస్త్రవిహితం మూర్ఖస్య నాస్త్యౌషధం॥

అనఁగా జలమువలన నగ్నియు, యాచ్ఛాదనమువలన సూర్యుని వేడిమియు, దండతాడనములచే వృషభగార్దభంబులును, యంకుశముచే మత్తగజంబును,యౌషధసేవవలన ఘోరవ్యాధులును, మంత్రప్రయోగములచే విషములు మొదలగునవి సాధింపవచ్చునటుగాని “మూర్ఖస్యనాస్త్యౌషధం” యనునీతిచే మూర్ఖుని మనస్సు భేదించుట కేవిధమైన యౌషధమును లేదట. గావున లోకమందలి జనులు పూజించుటకర్హులైనవారిని పూజింపకపోవుటచేతను, పూజించుట కనర్హులైనవారిని పూజించుటచేతను ప్రపంచమునం దేమి సంభవించుననఁగా.

శ్లో॥ అపూజ్యా యత్ర పూజ్యంతే । పూజ్యా యత్రావమన్యతే
తత్ర త్రీయం భవిష్యంతి । వ్యాధిదుర్భిక్షతస్కరాః॥

అనగా మూర్ఖులను పూజించి జ్ఞానులను పూజింప కవమాన పరచుటచేత లోకమునందలి జనులకు వ్యాధి, దుర్భిక్షము, అగ్ని తస్కరులవలన నప్పుడప్పు డతివిస్తారముగా భయోత్పాతములు గలుగుచుండునట కావున నైహికాముష్మిక సుఖంబులందగోరు నరుండెవరిని సన్మానింపవలయునో యెవరిని సన్మానింపఁగూడదో మతి గుర్తెరిగి సంచరింపవలయునట. ఈలాగున యెయ్యెడ నెట్లుఁబ్రవర్తింపవలెనో యట్టుల బ్రవర్తించుచు సదా భగవద్భక్తులం జేరి యాభగవంతుని పావననామమును స్మరించు నతఁడే ధన్యుండఁట కాఁబట్టి.

రాగము-మలయమారుతము-చాపతాళము.

ధన్యుడెవఁడో! దాశరథే॥ధన్యు॥ అన్యమందు చిత్తముంచియుండక నుయానందముతో । ధ్యానము జేసే॥ధన్యు॥ వరమృదంగతాళాదితం। బురవాద్యములశ్రుతిమీఱగా। స్వరశుద్ధముతోసనుసగమశ్రీ। నరద నెంకటేశాయని భజియించే। ధన్యు ॥

ఈలాగున రేయింబవలు పరమాత్ముని నామముచ్చరించు మహనీయుఁడేధన్యుఁడు, అటువంటివాని జన్మమే సార్థకమైయున్నది. లేనియెడ మనుష్యునకు మృగమునకుంగల భేదమెద్ది, పరుల యెంగిలికూడు మెక్కుచు వాయసంబు వెక్కసాలు మసరదే! భగవచ్చింతనలేని పురుషులకన్న మృగములే శ్రేష్ఠములైనవని నొక్కి వక్కాణింపవచ్చును ఎట్టులనగా, మనుష్యులవలెనే మృగములును గష్టముతో నాహారము సంపాదించి మెక్కుచుండుటయేగాక సగా మదవతుల యంగజసంగరంబునుండి సుఖరోగముచే గుందుచు మితిలేని దుఃఖములజెందు మానవులకన్న మృగములు ఋతుకాలంబులం దప్పని తరదినంబుల సంగమం బాసింపక మిగుల దేహదారుఢ్యమును గలిగి మెలంగు చున్నవి. ఏలాగునన. శ్లో॥ సింహోమదద్విరదమస్తకమాంసభోజీ సంవత్సరేషు కురుతే రతిమేకవారం॥ అనఁగా మిగుల దేహదారుఢ్యమును కలుగజేయు పదార్థములను గహనాంతర సీమలలో కోరి భుజియించి కుంభస్థలములయందుండి మదధారలు ధారలుగా బ్రవహింప మదించివిహరించుశుండాలముల మస్తిష్కమును భక్షించు సింహము సహా సంవత్సరమున కొకతూరి తనజాతి మృగములతో రతిక్రీడలాడు చున్నది.. కావున దైవచింతనలేక స్త్రీలోలులై సదా విహరించు మానవకోటికన్న మృగములే శ్రేష్ఠములైనవని జెప్పవచ్చునట మఱియు, కం॥ ఉడుముండదెనూరేండ్లును । బడియుండదె పేర్మపాము పదినూరేండ్లున్। మడుగునగొక్కెరయుండదె। కడునిలపురుషార్థపరుఁడు గావలె సుమతీ॥ యను నీతిచే నుడుము నూఱేండ్లకుపైగా బ్రతుకుచున్నది. సర్పము వేయేండ్లు బ్రతుకు చున్నది. మడుగునందు కొక్కెర యనేకదినములు జీవించుచున్నది. ఈమొదలగునవి యెన్ని

దినంబులు జీవించిన నేమి ప్రయోజనము కావున మానవుఁ డవతరించినందుకు పురుషార్థములు సాధింపవలసినదఁట ధర్మము, అర్థము, కామము, మోక్షమని పురుషార్థములు నాలుగువిధములు, అందు ధర్మమనఁగా వర్ణాశ్రమ ధర్మము, యర్థమనగా ధనము, కామమనఁగ గోరిక, మోక్షమనగా బునర్జన్మరాహిత్యము ఇందు ఆచారః ప్రథమోధర్మః" యనునీతిచే యాచారమే మొదటి ధర్మమయి యున్నదఁట. అట్టి యాచారమనుష్టించుటచే నేమికలుగు ననఁగా, శ్లో॥ ఆచారాల్లభతేహ్యాయు రాచారా దీప్సితాః ప్రజాః। ఆచారాద్ధనమక్షయ్య మాచారో హంత్యలక్షణం॥ అనఁగా శాస్త్రోక్తమయిన మంచినడవడికచే యాయుర్వృద్ధియును, యాహ్లాదమును, యక్షయమయిన ధనమును, యనిష్టపరిహార మగుచున్నదని మనువు వచించియున్నాఁడు. గాన నట్టి యాచారధర్మమును త్యజించుటచే నేమిసంభవించుననఁగా. శ్లో॥ దురాచారోహిపురుషో। లోకేభవతినిందితః। దుఃఖభాగీచసతతం। వ్యాధితోల్పాయురేవచ॥ అనగా శాస్త్రమునకును శిష్టాచారమునకు విరుద్ధముగా దనకు దోచినట్లు నటించువాఁడును, ఆచారవంతులచే దూషింపబడువాఁడును, రోగములవలన నెల్లప్పుడు సంకటము లనుభవించుచు నజస్రంబుగ పడియుండునఁట కాఁబట్టి సర్వధర్మములలో మొదటిదగు నాచారధర్మమును మనుజుఁడు ముఖ్యముగా నెఱవేర్పవలసినది. కావున నట్టి యాచారధర్మమనుష్ఠింపుచు సన్మార్గి దుఃఖనివృత్తియు, నిరతిశయ మహానందమును గలిగించు మహాపదవికయి బ్రయత్నింప వలయునఁట. మహాపదవియనఁగా ముక్తి (ప్రపంచమునుండి విడుపబడుట) ఇట్టి ముక్తులు సాలోక్యము, సామీప్యము, సారూప్యము, సాయుజ్యము, సార్ష్టిత్వము, యని యయిదువిధములు ఈముక్తులు విష్ణుభక్తివలన గలుగునవి వైష్ణవులును, శివభక్తివలన గలుగునని శైవులును, శక్తిభక్తివలన గలుగునని శాక్తేయులును, సూర్యగణపత్యుపాసనములవలన గలుగునని మఱికొందఱును వచించుచున్నారు. ఎవరెట్లు వచించినను భక్తిజ్ఞాన వయిరాగ్యతత్వములే మోక్షసాధనములౌటచేత యాభరణముల యొక్క రూపములు వేరువేరుగ నుండియు బంగారు మొక్కటేయయిన తీరున "ఏకోదేవ" యనునొక్కచే సకలచరాచర జీవాధారుండును, విశ్వరూపుండును, విశ్వాంతర్యామియునగు పరమాత్ముండొక్కండే యన్నట్లు కోరిన వారివారికోరికల ప్రకారము పదవు లిచ్చుచుండునఁట, ఇంతయేల, మున్ను ప్రహ్లాదుని జనకుండగు హిరణ్యకశ్యపుండు భగవంతు డెచటనుండునని కొమారుని ప్రశ్నసేయ ప్రహ్లాదుఁడు తండ్రితో, క॥ ఇందుగలఁడందు లేడని। సందేహమువలదు చక్రిసర్వోపగతుం। డెందెందు వెదకిజూచిన। నందందేగలఁడు దానవాగ్రణివింటే" అని నిశ్చయముగా బల్కియున్నాఁడు. ఇంతకును భక్తిప్రధానంబు, "భక్తిలేనిపూజ పత్రిచేటు" అని మహాజ్ఞానియగు వేమన వచించియున్నాఁడు. భక్తియనఁగా పూజనీయులకు వారియెడ తనకుగల యనురాగము భక్తియనంబడు. ఇది సర్వార్థసిద్ధికి మొదటిమెట్టయి యున్నది. భక్తిలేక యేకార్యము చేసినను ఫలింపదు. ఏలాగుననఁగా, తొల్లి యాకాశరాజను నాతఁడు డంబమునకుగాను బంగారు పుష్పములచేయించి యాపుష్పములతో

టల। నింపగునకుళములు॥జూచి॥ [illegible] బదరీఫలత
తుల॥జూచి॥ సుకపికి [illegible] యారా। [illegible] ములు॥జూచి॥

ద్వి॥ వారకామినులు [illegible] సుస్మితాననా।
కోరవి తలను [illegible] హాలంబులగా।
పాటల [illegible] నాటలనా [illegible] విధముల [illegible]।
పాటలగంధులు [illegible] ముని [illegible] గిరగింపక॥

ఇవ్విధంబున వేశ్యలు [illegible] నాప్పడు [illegible] బుష్యశృంగుడు [illegible] జూచి ఆ, యే
మీ, యీ [illegible] ములు! యే
మీయాస్వరములు! యేమి యీ [illegible]! [illegible] నా జన్మంబునందె
న్నడుజూచిననైతినా, నాభాగ్యమేమని చెప్పవచ్చు నాతపంబు పండెం గాబోలు. నా
తపోమూర్తియే [illegible] కాదు. వీరెవ్వరో [illegible] మునిసత్తములు. అహోయేమి [illegible]
లభ్యము. నిజముగా [illegible] అట్లయిన.

రాగము — [illegible] — ఝాంప తాళము

ఎచ్చటలతపసులు॥ఎరుగనుగరాదూ॥ [illegible]॥ స్వచ్ఛపు తేజము హెచ్చ
గునీతరి॥ఎచ్చ॥ ఈస్వరమేమిరా [illegible]। [illegible] నగో చెడి
ఎచ్చ॥ వేవేల్మానుల [illegible] జూచితి। [illegible]॥ఎ॥ ఆశ్ర
మమెచ్చటో యాఖ్యలెవ్వియో। [illegible] మానము॥ఎచ్చ॥

రెండవ భాగము.

సీ॥ ధరలోనహానులదలకోవిజృంభితి సరివత్తురె వీరిక[redacted]
పురహారుజోలెడు పుణ్యపురుషులను బూజించెదవి త్తోసి ।
వేదబుక్కులను విని విని నాసికుల హానసనాయెక ।
సుదినంబున యొూసాసులబూజచే సుకృతంబునింసారెక ॥

ఒకానొక గ్రామమున నతు [illegible] సంపన్నుడగు నొక బ్రాహ్మణుం డప్పటప్పటి యాచించి కొన్నుకున్న [illegible] యొక సాలిగ్రామమిచ్చి బంగారయుంగరమొకటి నిజేసి యిమ్మనుటయు, నాతడు వల్లెయని పనపనితనమువీర లోన లక్కను పోదగ పై బంగరు, మోలాముచేసిన యుంగరమొకటి నాసుబుచ్చి యాపారునకిచ్చుటయు, నాతడాయియయే [illegible] దర్శిం ప నిచ్చగించి మార్గంబున నొంగి [illegible] ధరియింప నొల్లక మూటగ ట్టుకొని కాశీపురంబున [illegible] భయంబు ద క్క అంగుళీయంబు [illegible] నెండగాక కాలక్కయుంగరము [illegible] మిగుల నా [illegible] జేరుచుం డనిట నా [illegible] నాయొగసాలియొ ద్దనె ఖరీదుకు బుచ్చుకొని [illegible] హంబునేగుటయు, [illegible] శరీరంబును గూడ వడ్డింప [illegible] పరిక్ష చేయ నాతనిభార్య తాను [illegible] నాతడు గొ మ్మమోసగించి [illegible] మిమ్ములను గూడ మోసగించినా [illegible] అయ్యో [illegible] ఆ మూవు లక్క వు, ఆమాడ లక్క [illegible] యుండనుంచుడు. కలికి నీ లైపోవును. [illegible] మోసగించినాడని పలుమారు బలు కుచు నిన్న [illegible] బుద్ధుల్యోంగము నీందుర్గుందుకు [illegible] తోడ [illegible] గొప్పబుపులనియుంచి మిగుల విభ్రమంబున, ఆహా ! నిక్కంబుగా నిక్కువలెను [illegible] లెక్కలేని తాపసేంద్రుల గనుగొంటిగాని [illegible] భాగవతోత్తముల నెన్నడు కనివిని యుగుంగ, ఛీ ! యేమి [illegible] వైరాగ్యయనము. వినినంతనె హృద యంబు దినకర [illegible] దలించు [illegible] బూపట్టుచున్నదిగదా. అయ్యయో, యీపుణ్యాత్ముల యాశ్రమ మెచ్చటనో, నామధేయంబు లెవ్వియో, నెచట గ్రుమ్మరుదురో దెలిసికొన [illegible] యాతురత, జెందుచున్నది. మంచిది, కుడువబోవుచుం గూర్చుకుచి [illegible] నేల అహో హృదయమా ! నీ

యారాటముమాని కొంతవడి శాంతింపుము. వారును నన్ను ధన్యునిగాజేయ నీచక్కిఁ జనుదెంచుచున్న వారని నీతీరున వితర్కింపుచుండ నా వెలబోంట్లు.

చేతోముదముఁ బాటలు బాడుచు చెలఁగి వేశ్య లతిత్వరనూ।
చతురతమీరఁగ నాట్యముల్ సేయుచు జేరిరి యతికుశలతనూ॥

ఇట్లా వేశ్యాంగనలు పెక్కు వినోదంబుల గావించుచు నాబుష్యశృంగుని రాయం జనుదెంచుటయు నాతఁడు.

చం॥ ఎదురుగనేగి డెందమున-నెంతయు భక్తిజెలంగ నమ్రుఁడై।
పదములవ్రాలి వహానిజన-భానముసక్ వెలబోంట్ల కింపుపెం।
పొదవఁగనర్ఘ్య జేసి కుసు - మోత్కర సత్సల కందపాళిచే।
మది ముదమూర వారలల-మాన్యుని గాగిటఁగూర్చియుబ్బఁగన్॥

ఈతీరున తనుం జేర జనుదెంచు వారకామినులం గని మహాత్ములనియెంచి నమిత భక్తిచే వారి కెదుఁగి దండప్రణామంబులాచరించి తోడితెచ్చి యుచితాసనంబుల గూర్చుండనియమించి విధ్యుక్తవిధానంబునఁ బూజించి కుశలప్రశ్నలఁ జేసిబుషివర్యులారా? మీయట్టి పరమభాగవతోత్తములఁ గానఁగు నాపురాకృత పుణ్యమే పుణ్యము! యీదిన మేసుదినము. ఈవన్యఫలంబు లారగించి నన్ను ధన్యునిం జేయుండు మహాత్ములారా యనుటయు వారలవి బుచ్చుకొని గాదెచ్చిన.

ఉ॥గా॥ అతిరసంబులువడలుయప్పములాదిగభక్ష్యము లేవ్వెడ్కన్ ।
హితవుగనిచ్చిరివారకామినులుయతులితగతినింపారన్ ।
ఇచ్చినభక్ష్యముల్ జేకొనివహానియునచ్చెరువుగదగజూచి ।
హెచ్చుగురుచులచెనువ్వెలియ్యారగమచ్చికతో భుజియించీ ॥

ఈతీరున నచ్చపలాక్షులిచ్చిన నమిత పరిమళంబులొలుకు యామధుర భక్ష్యంబులమిగులనాశ్చర్యంబునం జూచుచు నోరూర వేశ్యలంచూచి మునులారా మీరు మాక నుగ్రహించినవి మహాప్రసాదంబులుగదా! అహా? యీఫలంబు లెంతరుచ్యంబులుగా నున్నయవి మావన్యఫలంబులు గుండ్రంబుగ నుండవలె నుండును. గాని, యిట్లు పళ్ళికలవలె జిల్లులతో గూడి యమృతంబు స్రవించు చుండవు. మఱియు నీ లెఱింగున తెల్లని పైచర్మ మొలిచిన తేనియలొలుకు తియ్యని విత్తనము లిట్లు పిట్టుగట్టియుండవు. ఇవి యేయే ఫలములు. ఇట్టి ఫలంబులు గలతరువులు మీవనంబునగలవే! యీఫలంబులందలి బీజంబుల గొన్నిటినిదీసి మాయాశ్రమంబున నాటెదను. సరేగాని మీయరుత మెఱమెఱమెఱయుచు తెలుపు, నలుపు, పసుపు, ఎరుపు వన్నెలుగల యీతులసిపూసలదండ లెక్కడ గడించితిరి. ఆహా! ఏమి వీనికాంతులు! ఇంద్రధనస్సును మీరియున్నవి గదా. ఎట్టిగా మృదువులై మెరుపు తీగలబోలు

కమ్మలనిమ్మలగుచు పట్టిచూచిన చేనుండి జారిజారి పోవుచున్న యీనారచీరె లెచ్చటివి? యిట్టి నారచెట్లు మీయాశ్రమమునగలవేని నారుబోసి కొన్ని మొలకలు మాకు బంపవేడెద. మహాపురుషులారా, గమ్మగమ్మన కమ్మనితావులం గుబ్బుమ్మరించు మీమేనుబూది యెచ్చటిది? ఇది గనినుండితీసినదా లేక స్వయముగా చేసినదా అటుల గనినుండి తీసినయెడ మీయాశ్రమంబు చెంత నిట్టిగనులు గలవే మీరుస్వయముగ జేసినచో నాకాయోగం బుపదేశించిన నేనునుజేసి యూసికొనియెద. అయ్యలారా నిప్పుకణికెలవలె మెఱయుచున్న మీచెవికోనల పేర్లు రుద్రాక్షపోగు లెంతెవింతగనున్నయవి. మాయాశ్రమమందంతయు నల్లద్రాక్షలే కాచుచుండును గాని యిట్టివిలేవు. ఇంక మీయొద్దనున్న నాకనుగ్రహింపుడు. ఆహా, యేమి ఈచిత్రమని కొంచెము తేరపారి చూచి మీరెట్టి తపస్సంపన్నులో కదా. ఋషివర్యులారా, యించుక సైరింపుడు మీ తపోబలాతిశయంబు లెల్ల నిపుడు నాకుందెలిసె, యట్లున్న.

పం॥గీ॥ గనుసుసంకరిగల్గుశృంగంబుగలదు । నాదుతలనొండువికృతమై-మోదమొదవ । కుసురులైవర్తులంబులై-కొమరుమీరు శృంగములుకొంత మీయెద-నంగుమీరు। సరగుమీభాగ్యమేమి భాగ్య-మననియందు॥

ఋశ్యశృంగ మునింగుఱి డాకాంతల వక్షోజంబుల పలుమారు వదవిచూచుచు, కన్నుల నద్దుకొని ముద్దులిడుచు మహాపురుషులారా. మీ కెట్టి ప్రభావంబుగల్గుటను కారణంబమితప్రయాసంబున కనుగొంటిని. ఎట్లన్న నాశిరంబున శంకరటెంకరయగు శృంగమొకటిగలదు. మీకన్ననో మీతపస్సిద్ధి యంతరంగంబునుండి యుప్పొంగి గాంభీర్యభరా గుత్తులవలె గుత్తంబులై యింపుజెంపువహించు రెండుకొమ్ములు మీయురంబున బెరయుచున్నవి. మీమహాత్వం బీరెండు కొమ్ములే యేమును చెప్పక నవియె చెప్పుచున్నవి. మీమహానుభావత్వంబు పొగడ వీనికంటె సాక్ష్యమింకేమి కావలయును. అన్నిటికివియే చాలును అహా! యేమి యీసొగసు! యేమి మీభాగ్యమని యిటుల పలుమారు వారియురములెడవిజూచి మిగుల నానందించుచు తనశిరంబునందలి శృంగమునుజూచికొని విషాదంబుజెందుచు నిట్లు వారింగూడి పసిబాలునిరీతి ముగ్ధాలాపంబు లాడుచు శైశవవినోద చేష్టలం జేయుచు నాతఁడు.

రాగము కన్నడ-ఝంపె తాళము.

తాపసులార నా।తపమీడేరెహా॥తాప॥ బాపముల్బాసెమీపాదరజ మహిమచే ॥తాప॥ ఎట్టిపుణ్యులో ఎవరిశిష్యులో ఇట్టిమూర్తులనెచటగందునె ॥తాప॥ కందమూలఫలసారమేమందును । కమ్మనివాసనల్ గ్రమ్ముకొనెహా ॥తాప॥ భూతిసారునికబాగడగరాదుహా । బాలువునల్కుల

ము లేముద్దులుగుల్కు ॥తా॥ వేదపాఠ మోగుకి పికనాదమో । భేదము దెలియ నిర్వేద్యమాయెహా ॥తాప॥

హే తాపసోత్తములారా ? మీ కరుణయు శుభాకాంక్షలు జూచుచుండ నా మనంబు మిగుల నానందంబు నొందుచున్నయది. మహానుభావులారా నిర్భాగ్యుండనగు నా యమాయక కటాక్షంబుచే సన్నిధి గోవ్యగయ్య ననుగ్రహింపు మహనీయులగు మీ ప్రభావంబుచే నా పాపంబులువారె నే కృతార్థుండనైతి. అని

సీ॥ సద్గురుస్ఫురులచే సభ్యసించితిరో యింపుగ వేదస్మృతులఁ ।
నేలను నాకుపదేశింపుఁడు ఓ గొప్ప మీ యొక్క ఘనముగ ।
ఆసన మహిమలఁ జూపుచు నాకానందం బయ్యెడిని ।
వేసడ బెట్టక చెల్లుపడి గొంగును వేవేగ బిత్తరిని ।

మహానుభావుండగు యాశ్వంగబుగి వేశ్యలు గానము వేదగీతులనియు వారి యభినయ నాట్యంబుల యోగాసన క్రియలనియు గ్రహించినవాంతో యోగాభ్యాసము హంసలారా? మీరు పఠించు వేదపనస లేమి ఋషులచే నభ్యసించితిరి. మఱియు నీ యోగాసనంబు లక్రమముగ జూడ నవ్వించితిరి మున్నయది గురువులారా నేను మీకు శిష్యుండ నయ్యెద నాకు మీ యధ్యయనంబు గూర్చి యుపదేశించి నన్ను కృపజూడుఁడని ప్రార్థింప నవ్విలాసినులు పెక్కు మనోహరాయోగంబులచే నాయునిగ్రహము నమ్మిక గ్రహించిరి.

రాగము - సింధుభైరవి - ఆదితాళము.

మోచతురంగని సగునగా ... ॥ పల్లవి ॥ గతులు వగి యోగునగా మో ... ॥ చ ॥ సప్తస్వరాతీతగానము చెప్ప వె । నాదాలమధ్యమానాల దావే । లోకైగా యనగ ... ॥ మో ॥

ఇవ్విధంబున గోపవనిస్త్రీలు పసుపు గానంబులు సేయుచు, యభినయ నాట్యంబు లొనర్చుచు మధ్యమధ్య ఋష్యశృంగ ఋషీంద్రునకు నాగీతు లుపదేశింపుచుండ నాతండు రాగము నుదాత్తస్వరంబని గ్రహించి గానము కరింపరే వృము చెప్పలేక మహానుభావులారా మీరెప్పు న్యాయము జేసితిరో మీకీస్వరము లభించినది గాని నాకు నోటుబట్టుటయే కడు కష్టముగనున్నయది ! ఎంతప్రయత్నము జేసినను నాలుక తిరుగక పడలబడుచున్నది. ఇది యుదాత్త స్వరమేనా ! అందేదైన ప్రభేదము నుండునా ? యనుటయు వేశ్యలు మునికుమారా? యిది యేదైననేమిగాని దీనికి ఘూర్ణశక్తి లేక స్వల్పకాలములో రాబోవునది కాదనుటయు, ఋష్యశృంగుండు వెలదాంద్రంబు జూచి తాపసోత్తములారా, తమయొద్ద గురుకులవాసమైన జేసి యిట్టిస్వరములు నేర్వకున్న నా జన్మమునకు ఫలమేమిగలదు ! మీ శిష్యునియందు పూర్ణవాత్సల్యతయుంచి పాలముంచినను నీటముంచినను మీదే భారమని సా

గలబడ వేశ్యాజాలని లేవనెత్తి, నికీచింతయేల, ఈస్వరములు చెప్పరే తీరదని ఋష్య
శృంగునకు పలుకుధనముల శైత్యంబులం జెప్పుచు.

తో॥ మచ్చికమీరగ నచ్చికఁగలుపుల హెచ్చుగ నిచ్చుచు మక్షయున్ ।
విచ్చలవిడీయునాముని సత్తముతోడ వేశ్యలు క్రీడలు సేయన్ ।
ఆటలాడుచును బాటలు బాడుచు నాట్యము సేయుచు మిసుగులన్ ।
పాటలగంధులు హాలతమాపిరి బహువిధంబుగ నానంతరన్ ॥

ఈగతి నవ్వుల్లపాతాలు విలాసంబులను మాటలను నపోశకథంబుల శృంగారరీతు
లంజుతాపుడు నామునిగల్లఘునకు వినయాంగనలగా ముప్పతిల్ల స్నేహభావంబున నాతని
మనంబాకర్షించి ఋశ్యశృంగునింజూచి ప్రాణేశ్వరాభామిణులాబ నాతనితో.

రాగము- కాపీ -ఆదితాళము

తడవుమునులగనుగొందురా । తాపసులుండురుగాదా ॥తడ॥ సదనము
లనువిడనాడ । మానసోత్సాహములనాడ ॥ తడ ॥ కనిపించగుమావన
తరులు । హాయిసుఖ మిసమునకును ॥తడ॥ వేదవిధుల్ వ్రతములను । సాధు
జనుల సందర్శనమొంచగను ॥తడ॥

హాతాపసులున్నదరిమా హేపి రమ్యం బనుచెంచి నసోకనాచే నాల కాల
యాపనముగా గుణనిత్యము కైనేమిన్నుమిడిన నలందును. మానిని నివాసంబుల
కరిగి యుక్తప్రాయంబులనవసంగమును గాపము చేసి నాముగ్ధతాపసుండ
మగులవ్యాకులుఁడు చింతించె వారల గాంచి.

రాగము -ఆసావేరి -ఆదితాళము.

జంటయై నెలకొనియుంగలనా । మునులారా ॥ జంట ॥ నొంటిగ
నునగలనా । మునులా ॥జంట॥ చేరి ముదిమిన మీ సేవలు జేయుచు ।
నతులితగతియుంగాదము గూడను ॥జంట॥ సదయులారా నాసదనమురం
జిలె । ముదముగ శ్రీపదకజముహిణనె ॥జంట॥ మిము బాయగనోకని
మునుపు మహాయులౌ మగుగా హా నాపదిసైపగ ॥జంట॥

ఒద్దిక్షులారా! మీరునుండుటనె తెరగుంచ మీ సముఖముకో నామనం బమం
దానందముగ నెంచుమండ మిరెప్పుడు నివాసంబుల కరిగెద మన్న మదీయచిత్తంబు వా
తోద్ధూత శారదాభ్రశకలంబుంబోలె సెదరుచున్నయది. దయామయులారా, నేనేమి
సేయువాఁడ. మిమ్ముంజూడకుండిన నిముసంబొక నహోయుగంబుగ బొడగట్టునని యి
ట్లంగలార్చ వేశ్యలు మునిసత్తమునిం జూచి సేవాపరులగుటోనిద్ధి కనకీయు సుప్రసాదం

బులగు మాసదనంబులకేడనాడ నేమిటమాటిమాటికి రాజనదు. కాన మమ్ము మన్నించి మానివాసంబులకేగ సమ్మతింపుడని పల్కుటయు బుశ్యశృంగుండు మిన్నువిరిగి మీద బడ్డచందంబున భ్రాంతిజెంది స్వాగతంబున.

రాగము - హిందుస్తాని భైరవి - ద్రుపద్ తాళము.

దిలభాగాలగీమోరే! మునిజనకేనంగి ॥దిల॥ తనమన జపతప సబకర్మకేఘుటా! లాలరగీమోరీచిత్తామహీంపర ॥ దిల ॥ క్యాకరుంతకే దీక్ కీసంగనహీంచల! ఫలకరెనహాసిపరహారవినోదభలా ॥ దిల ॥ సిదః యనహాకరరఖాండదియోజీ! వ్యర్థహోవిమోరీజనసుధాశ్రీపర ॥దిల॥

హా పరమేశ్వరా, ఉత్తరిని నాచిత్తంబు స్వాయత్తంబుగాక మగుల తత్తరించుచున్నదిగదా! అయ్యయ్యో యీమునివరులు నన్నిరిలదనుక లీలావినోదంబుల స్వాంతము చిత్తునింజేసి నిర్దయులై నన్నుత్తరి విడుచుచున్నారుగదా. గైనవారిని కొంపవేడిరాని యెదవని యాపరికాముగా.

శ్లో॥ విడువం బోకీయం నన్ను యెడను వేడివిదులుమీరరయః।
సదయులారమీరలగిదిలిటికి కితనాత్మునిపైగనుకః।
కడుముడిమూపమీపదపజమునహాచుచే సంతోషంబుగనుండుః।
విదితయమ్ములుమీరెట్లుగనిధర్మములు జదువగలనెమోముందుః॥

మునిసార్వభౌములారా, మీయపూర్వస్నేహంబున నామనం బతులితానందమును బొందగింటికి ధన్యులారా, కష్టములరేని వాసించియుండు నాతికంబులవలె ననయంబు మీసందర్శనంబునకై వేచియుండు నన్నీయెడ దయమాలి యిట్లు నొంటిగ విడనాడి చనరినుబోటి సజ్జనులకిది పాడియయ్యా! నిన్నునేడు నాకన్నులపండువుగ మమ్ము నెసింపుచున్న నన్నిటుల మరంపిదింతాశ్రమంబున దోయుట ధర్మమయ్యా! సచ్చరిత్రులారా, మిముబాసియేనొక్కనిముసంబైన నుండగలనే కావున నాపై కరుణించి నన్ను మీవెంటం గొనిపొండు, నేమీకు శిష్యుండనై మీలలితమా శాస్త్రాధ్యయనంబభ్యసింపుచు మీయాశ్రమంబున నుండెదననుటయు, నావారాంగనలు మదంబున ఋషిసత్తముఁ జూచి.

శ్లో॥ మరిమంచిదిమేల్ భాగాయెనుమా యాశ్రమంబుమదిజేరః
గురుతరమతివై గూడరమ్ము మము గుణనిధి జాగేలరయన్।
బిరబిరబోదము దిడవేలనువిరికి సింకిమీరారారమ్మా।
పరిపరివిధములఁదలఁచిమూంచినను భద్రంబిదిగానమ్మా।

ఇవ్విధంబున వేశ్యాంగనలు బెక్కుమాయోపాయంబుల సమ్మోహాత్ముని తమవెంటరా బన్నుగడబన్ని దెచ్చుచు మార్గమధ్యమున.

చ॥ పలు తరుమంజుగీతములఁ బాడుచు మేలము లాడుచున్మహో
లలితమృదూక్తులాడుచును లాలనఁ గూడుచు నింపుసొంపు బెం
పలరఁగ మోహబద్ధునిగ నల్లన జేసికొనంగ దెచ్చిరా
నెలఁతలు ముగ్ధసంయమిని నేర్పున దద్గతి రాజధానికిన్॥

కం॥ ఘనుఁడగు మునికులచంద్రుఁడు। జనుదేరఁగ బోరమునం దజనులుపొంగన్। ఘనవర్షంబులు గురిసెను। దనసెన్ భూతములు ప్రాణితతి యుంపొందెన్॥

అట్లు వారాంగన లనేక శృంగారరీతుల ఋష్యశృంగునకుఁ దాపుచు తిసుకొనిరా ధానిం జేరం జనుదెంచుటయు నామహాత్మునిమహిమాతిశయంబున నంగదేశమునందలి జను లయుల్లంబు రంజిల్ల ఘనవర్షంబు గురియుటయు రోమపాదభూవిభుండతి సంభ్రమంబున

శ్లో॥ భటులు హితులు సామంతులుం ... యలు పడతియతిత్వరనా
బటులిజనియో ... పరమానందంబునను॥

మొక్కి సమ్మునికుంజరునకు భక్తిచే మోదంబునఁబూజం జేసెన్
గ్రక్కున గదలుచు పోవ మాయ్యక్క కుకరుణాత్ములు ఈ చెంతన్

అంగదేశాధీశుండగు రోమపాదభూమీశ్వరుండు చతురంగబలములు గొలువ ఋష్యశృంగమహామునీంద్రునిం గనుఁగొని యుచితవిధిఁ బూజించి మహాత్మా నామనంబు ముదమంద మదీయసదనంబునకు విచ్చేయుఁడని ప్రార్థించుటయు.

రాగము - బేహాగ్ - ఝంపతాళము.

రావమ్మ నాతిగునా। రావె నాకింపుగునా॥ రా॥ దురితదూరుతా మాగురుపులపూజింపక। నరుడుగనితిరసను సేవింపను॥ రా॥ వేదాధ్యయ నవివేకమహితఘున। సాధులగుసి సడియులవిఠచిటు॥ రా॥

ఋష్యశృంగమునీంద్రుండు రోమపాదభూపాలునిఁ గాంచి నరేంద్రా, జపతపా ధ్యయనసంపన్నులును, నమితపుణ్యులును, మహానుభావులగు మద్గురువుల నీమునీంద్రులఁ బూజింపక నన్నీయెడ సత్కరించి నీసదనంబునకు జనుదెమ్మని వచించుట నీకు భావ్యంబ గునా, యీఋషిపుంగవులఁగూడ బూజించి వారి యంగీకారంబు వడసితి వేని నేడ దయుక వీరితోఁ జనుదెంచెద నే గాని.

శ్లో రా॥ తనువున గాత్రింబులు నిలుచునె యీతపసులసేవిడచినను।
మనగలనే యీమునులను గాసియు మది నిమసం బరయగను॥

ఇట్లు శృంగఋషీంద్రుడు, బలుకుటయు నామాయుతాపసు లామహాత్మునితో ననుమానంబేల యిదేమేమును నీతోఁజనుదెంచుచున్న వారమని పలికి రాజమార్గంబున నందఱేతెంచుచు నాకస్మికముగా నావేశ్యలు మునికులబిడ్డానిని కనుమొఱుగజేసిస్వ గృహంబులం జేరుటయు.

ద్వి॥ జనులసందడిని మునివరుండు తా జనపతి సదనము జేరెన్
తనమది నెంతయు గురువులఁ గానక తల్లడిల్లి వెలిమీాఱన్

ముగ్ధభావుండగు శృంగఋషీంద్రుడు జనులసందడిని రాజేంద్రునినగరునం బ్రవేశించి తనగురువులబోడగానక యుల్లంబుఝల్లుమన మిగులదీనాలాపంబుల నెలుగెత్తి.

రాగము-హిందుస్థానిముఖారి-ఆదితాళము.

ఓహోగురూలారా। విడనాడ న్యాయమ॥ ఓ ॥ దేహముదాహమైదీనతగొందితి ॥ఓ॥ ఇంపుగ వేదస్తుతులవినుపించుచు సొంపుపెంపార నాచిత్తము సొక్కగ ॥ ఓహో ॥ కనుగొనమనమున నచదినమపరిమిత। ఘనవిభవముమీాకడ జేరెడినే ॥ ఓహో॥

కం॥ సదమలమతితో వారల। సదనంబుల నెఱుఁగుదులఁ-జాలక జడతన్ । మదిమోసపోయితినయో । యదియెట్లేగిన నిప్పుడటకు. నరుగుదునుగదా।

అయ్యయ్యో, మహాత్ములార, మీసందర్శనంబుచే నపరిమితానందంబుఁ జెందియుండబాయక మీచెంతనుండఁగోరు నన్నీయెడఁజాలిమాలి యీరీతి బేలగాఁజేయమీకోటిసుకృతాత్ములకుఁ దగునయ్యా! అక్కటా, పుణ్యాత్ములార మీస్నేహంబున కాశించివచ్చి యాశ్రమంబువిడచి మీవెంట ప్రాఘూర్ణ్యయనంబు చవిగొనిమన నింతమేరకు నరుదెంచిన నన్నీతెఱ విడనాడి నాగతియెంచువారెవ్వరు. సదయులార, మిముబాసి యొక్కనిముసమాత్రంబైనను నిలువలేను. మహాత్ములార, నన్నిట్లు వెక్కసెక్కట్ల పాలు సేయక రక్షింపుడు రక్షింపుడని మిగులఁగుందుటయు, రోమపాదభూమీశుండు తనకూమరితయగు శాంతయను బాలామణిని మునికిచ్చి పరిణయంబుసేయ నిచ్ఛగించిన వాడగుటచే నమస్కారంబునింపొంద బుత్రినిశృంగారింప నియమించి ఋషిశల్లభు నెదుటనిల్పి మునిపుంగవుదిక్కు మొగంబైయుల్లస.

ద్వి॥ కనుగొనుచుఁదచే నెమ్మోగమునఁగ। మునికుంజరుఁడురుగుదెంచె-మోదంబుసమీాా। మనవిఁపునఁడెపాడొంగా। దనకముదంబొసఁగుతోఁటె-తపసులభంగిన్॥

యమివర్యా, యేలచింతిల్లెదరు. మిమ్మిచట విడనాడిపోయిన యాతపసులకై మీమనంబునంగల వగబాయుఁడు. అల్లదెమీయెదురనున్న యామూని మిమ్మన్నివిధముల సంతోషింపఁజేయుఁగాన నికఁచింతింపక యీసంయమింగూడి సుఖంబున నుండుఁడను టయు బుష్యశృంగుడు.

ద్విరా॥ మదిజిగురొత్తుచుమైబులకింపఁగ మదిరాక్షిని గనుహెచ్చుచున్
ముదమొందుచు సతిసంశ్లేషంబున ముగ్ధభావమునఁజూచెన్
జూచిచూచితలయూచియా సుదతియుమునియని యెంచెన్
అచ్చెరువొందుచు నమితభక్తిచే నాలింగనమును జేసెన్

రాకొమరితయగు నా బాలామణిని మునిసత్తముండు నిలువెల్ల గన్నుల బరి క్షించి యాయువతి నొకమునియనియే గ్రహించి మిగుల భక్తిచే నాలింగనాదులొనర్చి రాజేంద్రునిజూచి చెలతనంబున.

ఉ॥ మానుగవల్కలోరుజప-మాలలతీరును మేనికాంతులున్ ।
బూని కెమ్మీరవత్రువలు బొందినయట్టియురోజశృంగముల్ ।
గానగవచ్చె మాగురుల కైవడిగా నివియన్నియున్ భళీ ।
వీనులకింపుసేయు ఘన-వేదరవంబులు దోపవిత్తరీన్ ॥

ఆతాపసోత్తముండు రోమపాదునింజూచి పుణ్యాత్మా, యిమ్మునియందు మా గురులరీతిని సకల శుభలక్షణంబులు గాన్పించుచున్నవిగాని వీనుల పండువుసేయు వేదాధ్యయనంబు మాత్రము వినరాకున్నది. అట్టిబుఋక్కులు వచించెనేని వీరిని నా గురువుగా గ్రహించెదననుటయు అంగవిషయాధీశుండు మునివర్యుంజూచి.

ద్విరా॥ వేదబుఋక్కులనువిహితాసనముల విధమెంతయునతిచతురన్ ।
సదయహృదయసీమునిసర్వంబును సాధ్యంబున నెఱిఁగించున్ ।
కావునమీరిటుకడువగనొందక కవగూడియునింపొందన్ ।
భావంబునమఱిభేదమొందకుడపారసౌఖ్యములెజెందన్ ॥

మహాత్మా! యీమౌనివేదాధ్యయనమం దతిసమర్థులు గాన మీరింక ననుమా నముడిగి వీరింగూడి సుఖంబున నుండుడని వచించి శుభలగ్న ముహూర్తంబున వారిరు వుర బరిణయంబు గావించి యామహాత్మునియనుగ్రహంబున రోమపాద భూమీశుండు నింపుపెంపు బొంపొంద భద్రంబుగ నున్నవాడని వసిష్ఠుండు దెల్పుటయు, దశరథ రాజేం ద్రుండు సుమంత్రింజూచి,

రాగము-బేహాగ్-ఆదితాళము.

వేగ రారమ్మంగాపురికి! సచివవర ॥వేగ॥ భూవిభుండగు రోమపాదుని! పూజించియు ఋష్యశృంగుని బడయ ॥ వేగ ॥ జాగేలను నీ వెడదడవాయె। యాగము సేయనామది ముదమొంద ॥వేగ॥ కులగురులగు వసిష్ఠులు జెప్పిన। కోరికెలిత్తరియపారమయిపార ॥ వేగ ॥

అమాత్యవర్యా! కులగురువులగు వసిష్ఠ భగవానులు చెప్పిన పలుకులు వింటివి గాదే. కాన వేవేగ రోమపాద భూవిభునిం జేరి పరమతపోనిధి యగు ఋష్యశృంగు నిటు దేవలయాగాన నిత్తరి ప్రయాణసన్నాహం బాయత్తంబు సేయుమని నియమించుటయు నాతండావల్లెయని మగునాడు,

సీ॥ చతురంగబలములు తనను గొల్వగను నతితరవిభవమొప్పారఁగ।
ధృతమతిం గడను దశరథేశ్వరుఁ డుదారత నాపురిజొచ్చెఁ।
చొచ్చియు వేగ నా ఋష్యశృంగుని హెచ్చుగ నవి పూజించెఁ।
మచ్చిక మీర రోమపాదుని మానితగతి గోరి మించెఁ।

ఇవ్విధంబున దశరథుం డంగరాజ్యంబున జేరి ఋష్యశృంగ రోమపాదుల నుచితరీతిం బూజించి తనకార్యం బెఱింగించి శృంగఋషీంద్రుని బనుపుమని ప్రశ్నించుటయు, నాభూకాంతుడు సమ్మతింప కొన్నిదినంబు లచ్చట వినోదంబుల ప్రొద్దు గడపి పిదప పత్నీసమేతుండగు ఋష్యశృంగుని గొదుకొని యయోధ్యానగరం బమిత విభవంబుల జేరుటయు.

సీ॥ కౌసల్యాదిగరాజకాంతలు కడుభక్తిని వధూవరులఁ।
తోషము మీరగ పూజలు సేయుచు భూషణపాళి గై సేయఁ।
ఆతీరున నతిసంభ్రమమొసగగ నాతిని గూడి యామునియుఁ॥
చేతోముదమున సౌఖ్యములందుచు స్థిరంబుగ నవలుండఁ।

ఇట్లతులితగతి కొంత కాలంబు గడుప నొకనాడు దశరథుండు వసిష్ఠమహాఋషిని కనుగొని గురువర్యా! తమ యానతి గైకొని యమిత పుణ్యుండగు ఋష్యశృంగ మహామునీంద్రుని దెచ్చితి నింక క్రతువు గడుపు మార్గంబు నుపదేశింపుండని నుడువుటయు, నమ్మహాత్ముండు దశరథునవలోకించి.

రాగము-ఘరజ-చాప్ తాళము.

అశ్వమేధక్రతువాచరింపు ॥రాజ॥అశ్వ॥ శాశ్వతసుఖసకలైశ్వర్యములభింప ॥అశ్వ॥ మున్నుగాదుగయనవాశ్వమొక్కటి। మోదంబునధ

దగ్గుమ్మరజేసి॥అశ్వ॥ దిగ్విజయార్థమైదిక్కులనుబోలు। వీరులువెను వెంటదీప్తితోనరుగగ॥ అశ్వ॥ ధారుణిగలయాభూసురతతులను। గోరి తురప్పించి కోరికెమీర ॥అశ్వ॥

దశరథేశ్వరా! ఇంకా నాలస్యంబు సేయక సకల శుభలక్షణ లక్షితంబగునొక యుత్తమ యవనాశ్వంబు దెప్పించి యథావిధిని దేవబ్రాహ్మణ పూజలు సెలంగ తురంగంబు భూప్రదక్షిణంబు సేయం బనుపుము. యా గాశ్వం బెవరైన హరియించినచో భవద్వంశంబునకు చేటువాటిల్లుగాన పటుభుజ బలాటోప సమన్వితులగు శూరులశ్వ సంరక్షణార్థమై వెంటనియోగించుట కర్తవ్యంబనుటయు పఙ్క్తిరథుండుముదమున.

ఢోరా॥ సకలలక్షణ లక్షితయగు నొకసనసహాయము దెప్పించెన్।

వికసిత దరహాసంబు-వెల్లిగొన వేదవిదుని బూజించెన్॥
తూర్యారావములు మంగళవాద్యముల్ నొచగసుభముహూర్తమునన్।
యార్యజనులుమునిగణ వందనంబున నాశీర్వాదముల్ జేయన్॥

ఇట్లు దశరథరాజేంద్రుండు సకలశుభలక్షణ లక్షితయగు నొక సవరయ తమాశ్వంబుదెప్పించి యథావిధింబూజించి, మంగళతూర్యారావంబులును, భూసురాశీర్వాదంబులును, సెలంగ.

గీ॥ వైరిమారణకరణసం-భరకృపాణ। పాణియైయింపుదశరథా
వనివరుండు। కోసలాంధ్రశుంకుయజ్ఞ-ఘోటకంబు। విడిచెపత్రుసుధగగ్గు
వీరవరులు॥

అని యివ్విధంబున లిఖించిన నొకబంగారు శాసనం బా యశ్వముయొక్క ఫాలభాగంబునం గీలించి విడచుటయు.

ఢోరా॥ అతిజవంబున హయరాజంబును నతులితగతి నింపారన్।
ఖ్యాతిగ ధాత్రీమండలమెల్లను గడుముదమున గుమ్మరుచున్
పెక్కుదేశములు పత్తనంబులు హోశమిచేజరియించెన్
నెక్కడదక్కక వర్షాంతంబున నెలమి నయోధ్యం జేరెన్

ఇట్లుదశరథమహారాజుచే విడువంబడిన యాగాశ్వంబు నిరంతరాయంబుగం బెక్కుదేశంబులు, పత్తనంబులు, వనంబులు మొదలుగాంగల పరిదేశంబులు గల ధాత్రీమండలంబంతయును కలయంగరిగి వర్షాంతంబున నయోధ్యంజేరుటయు రాజేంద్రుండుహ్వాంగి వసిష్ఠాది మహాఋషుల యుపదేశంబు న.

రగడ॥ సరయూనది యుత్తరతీరంబునఁ - బరమపావనంబై య
లరారెడి - పుణ్యధారుణింబోడిమిమీరనగణ్యశిల్పవిద్గణములచేతను-క
రమింపగుబంగరు కాంతులచే ఘలమెఱమెఱసెడి మేలగుదీప్తుల - నగ్ని
వేదులునునాదిగగలిగెడి యమితవిశాలపు యజ్ఞశాలలును చావడులు
నుమఱిసత్రిసమితియును-చప్పరంబులునుచలిపందిళ్ళను-నొప్పిదంబుగ
ననుచితవిధంబుల గట్టించియు నటుఘనతమీరగ-వేదవాదులగు విప్రు
లుమఱియున్-కర్మనిరతులగు క్రతువేత్తలును జపతపోధ్యయన చతు
రతమించినమహానులు యోగులునమాన్యులు పండిత-కవిగాయకమాగధ
వైతాళిక-నాట్యాంగనలునునయముమీఱగ-నమితపుణ్యులైయలరారె
డియా-జనకృపాలుని చతురత వెలయఁగ-గాశీవిభుకేకయ సౌవీరుని-చే
దీశునిమగిసింధుపతినిగా-కలవారిని వేగమరప్పించియు - భూదానంబు
లుగోదానంబులు - కనకహయాదిగ ఘనదానంబులు-ముఖ్యగ సేయు
చు ముదమింపొందగ-నమితతపోధనులగు వసిష్ఠముఖు-లమరొందగ
ఋష్యశృంగునిలో-హోమగుండముల హూతముల వేల్చుచు-నశ్వమేధ
మును నాదశరథుచే-శశ్వల్లీలను సంఘటింపించుచు-పొలుపొందగ నా
పుత్రికామేష్టియు-నంతరాయమూవంతయు లేకను-నేర్పుమీఱ నానిర్మ
లభక్తిని-వేల్చెడి హోనలవీతిహోత్రమున-గృష్ణవర్ణుఁడుత్కృష్టదేవుడు
ను-రక్తాంబరుఁడునురక్తానునుఁడును పీనవక్షుఁడును పృథులాంసుఁడును
దివ్యభూషణుఁడు దినకరతేజుఁడు-భవ్యాకారుఁడు పరమోదారుఁడుపూ
జనీయుఁడగు పురుషుఁడొక్కరుఁడు-పావనతరమగు పాయసంబుగల భ
ర్మపాత్రమట్టు నలపలికరమున-వెలుఁగగ నిలచియు వెసదశరథుతో-
గంభీరోక్తులుకనడిచెలఁగఁగ-నతులితగతినీనతఁడిట్లనియెన్॥

ఇట్లు దశరథరాజేంద్రుం డమితభక్తిజే ఋష్యశృంగు బురస్కరించుకొని మహా విభవంబున నశ్వమేధ క్రతువును, బుత్రకామేష్టియు యథావిధిగ నడుప నాహోమగుండమునుండి కృష్ణవర్ణుండును, దివ్యమణిభూషణాలంకృతుండగునొక మహాపురుషుండు దక్షిణకరమునునొక పాయసపాత్ర వెలుగ హోమగుండంబు నుండి వెలువడి శరథుని జూచి గంభీరోక్తుల.

గీ॥ దేవనిర్మితమైనయీ-దివ్యపాయ । సంబమ్మృతతుల్యమగునిదు-సతులకిమ్ము । హరిభుజచతుష్కమునుబోలు-నట్టిసుతుల । నలువురనుగాంతువిక్ష్వాకు కులవరేణ్య ॥

సఫలమనోరథా దశరథా, యింకతడవు సేయక దేవనిర్మితమగు నీదివ్య పాయసమును, నీసతులకిమ్ము. అతిశయరూపసౌందర్యులును, నమితబాహుబల యవార్య శౌర్యధుర్యులగు కొమరుల నలువురను గాంచెదవని వచించి.

దోరా॥ యజ్ఞపురుషుఁడటుపాయసమిచ్చియు నంతర్ధానమునొందెఁ ।
యజ్ఞులుమదిలోనానందింపుచు నద్భుతమనికొనియాడఁ ।
వాసిగదశరథుఁడానందంబున భూసురతతికివినంతఁ ।
భాసురగతినింపొందనహారిగ బహుతరదానములిచ్చెఁ ।

ఈతీరునఁ బాయసపాత్ర దశరథునకచ్చి యజ్ఞపురుషుం డంతర్ధాన మొందుటయు, గడుముదమంది రాజేంద్రుఁ డవార దక్షిణలచే వసిష్ఠ ఋష్యశృంగాది మహాఋషులఁ దృప్తులజేసి పాయసపాత్రితోడ ధర్మపత్నుల చెంతం జేరి కౌశల్యా దేవితో

రాగము హిందుస్థానికాపి-ఝాపెతాళము.

గైకొనుమినెపాయసము। కలుముగమాస్పదము ॥ గై ॥ గైకొనుమికసీతరిదడవేటికి। ఘనులగుసుతులనుగాంచనదగునికి ॥ గై ॥ నీసరిసుదతులు గైకేయిసుమిత్ర। శ్రేసరిభాగము ల్వేడుకనిడిమఱి॥ గైకొను॥

ప్రియసఖీ భగవదనుగ్రహంబుకడిమి చిరకాలంబునకు లభించిన నీపాయసము గైకొని సగపాలు నీవును, నాయవలో చెరిసగము సుమిత్రాకైకయుల కొసగుము. ఇదె పాయసపాత్రము, గొమ్ము పొమ్ము అని వచింపుటయు, కౌసల్యామహాదేవి నిండువేడ్కచే పాయసపాత్రచేకొని.

దోరా॥ పాయసంబువగభాగముల్ రెండుగ భాగించియుముదమారఁ ।
నాయవలోసరిసమభాగంబులు నాతిజేసెమదియూరఁ ।
పిన్న భాగమొక్కటియునిచ్చెను ప్రేమచే సుమిత్రకునా।
వన్నెలాడియు వెసిభాగంబసి వనితగై కేయి జేరగనా।
గొనుమువిడినై చియునుగ్రదృష్టిచే భావమాయ నిక్కోపమునన్।
తామసంబుతోనైసహజంబుకను తరుణికౌసల్యతోసనెఁ ॥

ఈతీరున బతియనుజ్ఞచే కౌసల్యాదేవి పాయసపాత్రవందుకొని భాగద్వయంబొనర్చి నాయవలో నిరు సమభాగంబులం జేసి యొకపాలు సుమిత్రకు సమర్పించి పి

దప కైకేయింజూచి యిదేనీభాగంబు గొనుమని యివ్వ సమకట్టుటయు నా కేకయాత్మజ క్రోధంబుమీరంబోపలు మడివడతీక్షణవీక్షణంబుల కౌసల్యామహాదేవింజూచి.

రాగము-సింధుగానమాంచ్ - ఆదితాళము.

భళిభళి తెలిసెనులేవే ! భళి నిక్కమునినెక్కెత్తెనె యెక్కువని ధిక్కరించి, మక్కువనుజూపుగీతిటక్కుబిక్కు జేయ ॥భళి॥ సారెకునా సరివారు లేరనుచు మేరమీర, బారుబూరు మాకు పరుగుల్బరిబారి జేరి ॥భ॥ ఇత్తెరిని విభునితో గుత్తగనుగొన్నరీతి। పెత్తనము సేయరాకు చిత్తము ప్పుదిక ॥ భళి ॥

ఓసి, యేమి నీకులుకులు నీపరివారెంద రందగోయుండ నితరని పెత్తనము గట్టికొని పాయసంబు బంచి పెట్టిపిచ్చేసితివిగా ? భళీ, యిందరిలో నీ పెక్కుడుదాన వని దలచితివిగాబోలు, చాలుచాలు, నీచేలతనంబు జాలింపుము, ఆపాటిమోమున కరపడి పసపస్నల్లు నీవిత్తరి బారుబూరుచుని పరుగులుబారుచు పాయసమివ్వ నేతెం చిన నేబుచ్చుకొనియెదననుకుంటివి గా. నీంకెటు లక్ష్మణుడుంగు లధికులమగు మేమం దరముండ నీకే బెద్దతన మెట్లుగలిగినది. నీయాధిక్యతి నటుగట్టిపెట్టి యీపాయస పా త్రనిటు దెమ్మా నేబంచిపెట్టెదననుటయు కౌసల్యామహాదేవి మిగుల శాంతంబున కై కేయిని జూచి.

రాగము-జంఝూటి -చాపుతాళము.

వేలకుమిచ్చుట బేలవగుచుచుపికి.నులుగాను యోబాలవినవే ॥ వేల॥ చాలుచాలునీసంగతి తెలిసెను। సహజంబగునిన యూటముగా ॥వే॥ వె య్యారువిధముల విపరమ్ముజూచిన। గయ్యాళినీగతులిటునూనకే ॥వే॥

కైకేయి! పలుగాకవయి జెలిసంబున నిచ్చుటవచ్చినట్లిచ్చుట ప్రసంగించు నీ యప్రచ్ఛ సంభాషణంబు లికజాలింపుము. గయ్యాళివని యెరింగియు జీవితేశ్వరుల యానతిమీరలేక పాయసంబు నీకివ్వ సమకట్టితిని, గానిచో నీమ్రోలనిలుచువారె వ్వరు నీకుటిలత్వతనంబు బింకను పసువక నీకెటుల పెద్దతనము గలిగెనని నుడివి తివి పూజ్యులగు ప్రాణేశ్వరు లిచ్చుటచే లభించినది. ఇక నేమనందువు. నీయ సంగత ప్రలాపంబు లిత్తరిజాలించి చిత్తమొప్పననీపాయసంబు గొనుము. కానిచో నవలి కరుగుము. నావుడు కేకయాత్మజమహారౌద్రంబున కౌసల్యాదేవినిజూచి.

ద్వి॥ మందలమార్తి నెప్రాణేశ్వరులనుమమత మీరజొక్కించి। డెందంబున సందియము లేకను దిరుగదలంచితివిమించి॥

బెదరింపగనియెడభయముఁదుమునగుఁదు వారు లేరిచట౯ ।
కదరకని త్తరిపరి పరివిధములచదువు సేయరాకిచట ౯

ఏమేమి ? యిప్పుడేమి వచించితివి. నందులమారికై బాహ్రికేశ్వరుల చేఁజిక్కిం చుకొని యిచ్చకువచ్చినటుల ప్రేలఁజూముచున్నావుగా. నంగనాచివలె పలికి శ్రీరంగనీతు లెన్ని చెప్పుచున్నను నీగుట్టుబట్టబయలు కాదనుకొంటివేమో ? అమ్మపుట్టిల్లు మేనమామ నెఱుగఁడన్నట్లు నీసమాచారంబు నాకుఁదెలియదనుకుంటివాయేమి? నీయాధిక్యతయు,నీవంశీకుల ఘనతయు నాకు క్రొత్తలుగావులే. నతిలనాంగినం బోలు నీనటనచాతురీమహిమకును, నీతేనెమాటల పాలపుకును, మచ్చుమందులు తిలకెక్కినప్రాణ ప్రియులు మోసపోవలయునేగాని యిందిరు లేవారును విశ్వసింప నేరరు. మదీయవచనంబులకుమారాడ నోరెత్తక నావలికరుగుము. లేకున్న నలుగురిలోన బసిఁయార్చదనవుడు కాళ్లా పహాదేవి కైకేయితో.

గీ॥ ఔనమేలౌను ంవిమారాట-నాంచితిని । చిఁరసాగిని ముచుగోలు-సింధురాజ । వఁగమదియొశ కేకయ-వంశ ముఁ। నలిసె దెలిసెను వాలునీ-కొలదితెలువ ॥

ఔనౌరా కుసి ! మొదటినుండియు తామసగుణ ప్రధానవనియే నిన్నెవ్వరును జేరవెరతురు. మేలు మేలు నీవా మావంశము నెన్నుదానవు. సింధుకేకయ వంశముల యాధిక్యతసందలి శబ్దార్థముల పొందికనుబట్టియే సనాయాసముగ గ్రహింపదగు స్నిగ్ధనులేక లగ్గుకుడిచి యశోబంధులగు ప్రాణేశ్వరులు చూచుచుండ, పరమతపోనిష్ఠా గరిష్ఠులగు వసిష్ఠ భగవానులాది మహాగురువల్లభులు శిక్షింపుచుండఁ కేతులుదిగ్ప్వాచు, నక్షీయించుచు, నిచ్చకువచ్చినటుల ప్రేలెడునీకన్న నటీనాంగన లెవ్వరు, మాబోటులు నీతోఁ బ్రసంగించుటయే ననగునరా, నీప్రమోలనిలమటయుంగూడ మాకనుచితము. నీవెన్ని కాములు ప్రేలినను నాకంత నుంచేయని పలుకుటయు నసిష్ఠమహాముసీంద్రుం డాలిగవుకనుగొని కైకేయింజూచి నిందాసుచనంబు.

రాగము-కాంభోజ ఆదితాళము.

వినుమిూ మానినియోమలా! తగనుబలుకచు ॥విను॥ కనులారగనుగొనవె। బనిలేకను, బెనువాద ము । ననయంబిటు । గానగరాదు ॥ విను॥ భూరమణీపతియానబూని । తరుణికౌసల్యాదేవి । చేరిపాయుసం బిడరాగను । మేరమీరి । కోరులాడి । పోరాటముచునాసదిగదు ॥విను॥ నిసరిపెలతలలో వేసరితెలవంపుగాగ । నినుని చెరులుచాగాని । హాసుగాపరిహాసమా । నిన్నోసమానమె ॥విను॥

ఏమమ్మీ, కేకయాత్మజ, నీప్రాణేశ్వరుని యనుజ్ఞఁగొని పాయసమివ్వ సమకట్టిన కౌసల్యాదేవితో నీవీరీతిఁదర్కింప సరివనితలు నవ్వరే. నలుగురిలో నీతలవంపు లేలా? చాలా యీలీల గోలుపోక మాపలుకు లాలకించి యీపాయసంబు గైకొని మేలుగాంచుము, ఇంత తగనిరీతి బేలవగుట యెందు తగదని వచించుటయుఁ గౌసల్యాదేవి వసిష్ఠమునీంద్రుని యనుమతిచే.

ద్వి॥ ఇచ్చెను పాయసమొక భాగము తానింపుగ గైకేయికసి ।
హెచ్చుగ సతమతము మదినణగించియు బుచ్చికొనియెన స్త్రీసీ ॥

ఇవ్విధంబున కౌసల్యామహాదేవి పాయసంబులం బంచి యివ్వ నామువ్వురు పత్నులు పరమానందంబున గురుబ్రాహ్మణాశీర్వాదములు సెలంగ నారగింపఁ బోవు సమయంబున.

ద్వి॥ ఎక్కడనుండియో పులుగొక్కటియు నేపుమీరఁగ జనుదెంచె ।
గ్రక్కున సుమిత్రపాయసంబును గైకొని యెగసుచు మించె ॥

ఇట్లు సుమిత్రామహాదేవి పాయసంబుగోలుపోయి మిగుల దుఃఖంబున.

రాగము - బేహాగ్ - ఝంపతాళము.

ఆసించితిని సంతోషముగా ॥నేనా॥ యాసించి పాయసమీతరిగా నిచ్చె। భాసురసుతులవిలాసమును జూడ ॥నేనా॥ కోరి, యాపాగిమ గటు జేరి, నాపైనింత విరోధి, నన్నలతి జేసెగా। సురాముడైన, సరేనిట్టిరీతిని ధారుణిలో నవినజూచెగా ॥నేనా॥ పాపపు, దైవమా, పగబూని నాపై, నాపు జీయని కాదలచెగా। నోపిక లేని నాసుమనోహర సమీహ సకలంబు నశాయెగా ॥నే॥

అయ్యయ్యో, నేనేమి సేతునమ్మ? సంతోషంబున నీపాయసంబు గొని ప్రేమించి సుతుల గనుగొన నెంచ్చిన నమ్మిక యుండెను నా యాస లెల్ల నడియాసగా జేయ సాహసించి పక్షి యచ్చటనుండి దాపురించినదేగదా. అహో పరదైవము నావంటి దీనురాలినే యిట్టి యిక్కట్ల పాలుసేయఁ బాడిగాదు గదా. హా! యేమియీచిత్రము జనసమూహంబను భయమొకింతయు లేక యాబేలపులు గీలీల నన్నుంజేరి యాశ్వీర్దత్తంబైన యీ పాయసంబు గొనిపోవఁగాఁ దగునో కదా, ఆహా యేమి నాదురదృష్టము. ఇంక నేనీ తనువున జీవించియుండ నెట్లు. అకటకటా, పూర్వజన్మంబున నేనెవ్వరి కట్టి యపకారమొనర్చితినో గదా, ప్రారబ్ధకర్మఫలం బనుభవింపక తప్పదు గదా. హా జగదీశ. నాపైదయజూపుము దయజూపుమని యీవిధంబుగ పలుమారు దుఃఖించు సుమిత్రాదేవిం జూచి వసిష్ఠుండు మిగులజాలిగొని యొల్లన నాసన్న బోయితో.

ఢోరా॥ విలపింపగ నిత్తరిజా గేటికి జాలింపుము మదిచింతన్।
కలకొలదిని యిప్పించెద బాయస ములుకుమాను సత్వరగన్॥

బాలా యేల నీలీల మేలుగానక వెనుచింతంగూలెదవు. గతించినదానికి వగచిన ఫలమేమి. కొంత యూరకుము. కలిగినకొలదిలో నీకును పాయసంబు కొంత లభింపంజేసెదనని కౌసల్యాదేవిం జూచి, కొమ్మా తనపాలి పాయసంబు బోగొట్టుకొని మిగుల వగబొగలు నీముద్దుచెల్లెలకు పాయసంబు కొంత నీభాగంబునుం డెత్తియివ్వవమ్మా కైకేయి, నీవును నటు గావింపఁజనదటమ్మా. మీయనుంగు నెచ్చెలియటు పరితాపముం జెంద మీరూరక నిరీక్షింపఁ దగునటమ్మా, కాన వేవేగ మీమీ పాయసంబులనుండి కొంతకొంత మీ కూర్మి చెలికిడుఁడని వచించుటయు నాకేకయ రాజపుత్రి నిప్పుద్రొక్కిన కోతివలె నదరిపడి మిగుల నాగ్రహంబున వశిష్ఠభగవానుని కలయంజూచి.

రాగము-కమాచ్-చాపుతాళము

చాలుపోపో యీవగ నేలగా ॥పోపోపో॥ మేలు॥ తెలియకనుగోలు బలికెదవేలనో, యిదిమేలు, మమ్మారు॥ చాలు॥ ఇచ్చ, కాల మాఱిచ్చ, గాడిద మగిచెచ్చ, పెచ్చులుబల్కిచెచ్చ, యిదిరచ్చ, ॥చాలు॥

ఏమేమీ, కులగురుండ వనియెంచి మిన్నక నెన్నిమారు లూరకున్న నిచ్చకాల మాఱిచ్చగాడవై మాటమాటకిటు పిలువని పేరంటకమునకు పెత్తనము సేయ సమకట్టుచున్నాఁడవు. ఇచ్చకువచ్చిన మేరకు కాసులరాబుచ్చుకొని యూరకపోక కలహాశనుని పగిది జెలువొందుచు నీవంటివారనేకు లూరకుండ సారసారెకు మమ్మిటు బెదరింపఁ జూచుచున్నాఁడవుగాబోలు. నీకు మాపనులతో పనియేమి. నీవుకాదు సరిగదా నీకంటెబిచ్చపు బాడబులు వేవేలువచ్చి మ్రొక్కులిడిన నేనీపాయసంబున గవంతయైన నొరులకిచ్చు దాననుగాను పోపొమ్మని బలుకుటయు నాతాపసవరుండు క్రోధావేశంబున నరుణ తరుణ లోచనుండై యాతరుణిని కలయంజూచి.

క॥ మదమున నోడలెఱుఁగక నిటు। పదరంగా బాడియగునె వాగకు మెదుటన్। బెదురింత లేక నన్నున్। జగుగున నాడంగ గాకు-స్సై చితిమిపుడున్॥

కైకేయీ! నీతులువతనంబెల్లగను దెల్లంబుగాగ మదగర్వాంధకారంబున నోడ లెఱుంగక నోటికొలదిటు ప్రేలుచున్నదానవుగా మంచిది. ఇప్పుడిప్పుడే నీసేతకుదగిన ఫలంబు మదీయ తపోబలంబుచే గలుగజేసెద. నించుక సైరింపుము. నావుడు కైకేయి మనంబున కడు దిగులొంది క్రోధావేశంబుచే నోడలెఱుంగక నీపరమతపోనిధిని పెక్కు గారులాడి పాపంబు గట్టికొంటి. ఇమ్మహానుభావుం డలిగిన త్రిలోకములైన భస్మ

భూతంబు జేయంజాలు. ఇఁక నాలెక్కయేమి. కాన వేవేగ నీఋషివల్లభుని శరణంబు వేడుటయే కరణీయంబని మంతనంబున చింతించి.

ద్విరా॥ వడినడిగనుజని పరిశ్రమపదములంబైబడి యడలుచుమిగులన్
కడునుగ్రాక్షరతవ చింబించిన నుడువులుగాపుమనుచు నొంటలిడగన్
ఇచ్చెద దేవరయానతి మేరచెలియాపాయసము సుమిత్రకునూ।
హెచ్చినగినుకచు మచ్చిగసేయుదయుంనుయు లింకనలుగకనూ॥

ఈతీరున కైకేయి ఋషివల్లభుని పాదంబులపైఁబడి స్వామీ! మూర్ఖత్వంబున బలికిన నాయవజ్ఞతను మన్నించి నన్ను రక్షింపుడు. ఇదెతమయానతి శిరసావహించి యీపాయసంబున సగభాగము సుమిత్రికిచ్చెదననుటయు, యమివరుండు సమ్మతింప నటు గావింప నాముగ్వురు వనితలు పరమానందంబున పాయసంబు భుజించి నిండారుముదంబుననుండ కొన్నాళ్ళకు.

ఇంగ్రీసభమట్టు-రాగము నేహాగ్ - ఛాప్ తాళము.

నెలలూర మనలెన్నితులకును దలపులూరగా ॥నెల॥ గాలిసోక ముఖములునరుచి బడలికయూర్పుల్ ॥నెల॥ తెలుపెక్కెదలుకు చెక్కులు కళికెల్లమరుమ్యోని త్తరిక। పలుకులుగు దిగోరికల్ విలసిల్లెవేడ్కమీరగన్ ॥నెల॥ పాలిండ్లమేచకకాంతిబూనె వారెరయొసరింపగన్ । పజంవింత లాయెకాంతలకునుఫలతతిజూడన్ ॥నెల॥ లేవేభుజియించిమలయుతావి మేననలదగా । రావేమేరాజుపైనలిగితోరమ్మని చెలుల్బిలువగా ॥నెల॥

దశరథ మహారాజు పట్టపుదేవులగు కౌసల్యా కైకేయి సుమిత్రిలు మాలాం దౌగుటతోడనే చెక్కులు పలపబారియు, నరోజాగ్రముల యందు గృష్టవర్ణం బాక్రమించి నూగారు దట్టముగా సందడించుటయు, ఆహారవిహారములయం దాసక్తిలేక మితిలేని కోరికెలు గోరుచుండుట సఖీమణులుజూచి చెలీ యమృతోప యూకంబులగు పదార్థంబులేల భుజియింపరమ్మా? కురులు దువ్వి కొప్పున విరిసరులుహాయువుగ నేల దురుమరమ్మా? సయ్యాటంబున మీరాజేంద్రునిపై నలిగితిరాయని నర్మగర్భోక్తులు బలుకుచుండ కళలూరి వేవిళ్ళుమీర దశరథావనివరుండు పెన్నిధిగన్న పేదచందంబునకడు ముదమొందుచు నిర్భర గర్భభార విశ్రాంతులగు నక్కాంతలకుబుంసవనాది సమస్తశుభ కృత్యంబులొనర్చి కోరికెలూర నతివేడ్క బుత్రోత్సవంబునకై నెదురుచూచుచుండె.

ఉ॥ అల్లనముప్పదకూతునకు-నర్మిలిగూర్చు మగంపు రాముడం।
చుల్లమునందునెంచి యుల యుర్వి తదీయతనూవిలాసమున్।

మెల్లనజూడగర్భములు-మేకొనజొచ్చెడువారిభూమిభృ
ద్వల్లభలంత మంటికొర-వాగని రప్పటికాహ్లాదంబునన్॥

అనగా భూదేవి తన యనుంగుబుత్రికి ముందు శ్రీరామచంద్రుని మాధిరిగా కాగలవాఁడని యెంచి తనయుల్లుండుకానోపు నా రాకొమరుని రూపవిధవాతిశయంబులు చూడ మిగుల కుతూహలముకొంది యాతురతతో కౌసల్యాదేవి గర్భమందు చొచ్చి చూచుచున్న దాయనునీతిని పఙ్క్తిరథుని పట్టమహిషులందరును నానాటికిమంటిపై నాసగలిగియుండుట కుపక్రమించుటయు, రాజేంద్రుండును ప్రియాంతుల కోరికలుదీర్చి మదినెంచి ముమ్మరంగు కౌసల్యాదేవి మందిరంబునకుం జనుదెంచుటయు.

ఛోరా॥ పతివచ్చుటఁగని పణఁతెదుతెగిన పాన్పుపైన కొలువుండక।
యతితరమద్భుత మదిదోపగ నృపుఁడాత్మగతంబున నెంతన్
ఎన్నఁడెఱుంగము నింతియెడల నీయద్భుతంపు కృత్యములన్
కన్నులఁజూపఁగ కడుచిత్రంబుగనున్నవి కామినినడతల్

దశరథేశ్వరుండటు కౌసల్యాదేవిమందిరంబు బ్రవేశింప నాదేవి తన కెదురుగా రాకుండుటకు కారణంబారయనేరక మిగుల విషాదంబున నావలంగాని హంసతూలికా తల్పంబున తానెచ్చుచున్న నటులేనక మిగుల గాంభీర్యంబున కొలువు దీరియుండిన బ్రాణేశ్వరినిం జూచి నిశ్చేష్టితుండై యల్లన నాయంగని మిగులశాంతివచనంబుల యేమని హృదయేశ్వరీ మాయెదుర నెన్నడు నీతీరున జరియింపనోపవే నేడేల నీతీరున నున్నావు. నీవిట్లు వంతనంబున బెగడొందుటకు కారణంబేమి తోఁకోఁ. ప్రియసఖీ! కలకాలగి శుభతపగఫుము, నేనిప్పుడిప్పుడె నీయభీష్టంబు నెరవేర్చెద వెల్లువక నెఱింగింపుమనుటయు నయ్యింతి.

ఛోరా॥ అమితంబగు క్రోధంబెసఁగగను యుక్కుంచిగతెగధూర్తన
గోమలుముడిచియు కిఁకగగత్రిగెటు కనుఁగొక్కయు తాంబలికెన్॥

ఇట్లు దశరథరాజేంద్రుండు వచించుటయు, నాయుశతిగోపలు ముడివడ కనులెఱ్ఱజేసి దశరథునింజూచి యతిశయగంభీర భాషణంబులు నెలంగ ఓకీదశరథా?

దండకము॥ శ్రీమీారసన్నద్ధి సేవింపకిట్లల నీవస్యబుద్ధిన్ విడంబించితే దేవదేవుఁడు నారాయణుఁడన్ నతార్తికరణత్వాంచణుఁడన్ మహాయోగిరాడ్భవ్య విత్తానులక్ష్యుండు నీకిట్టి గర్భంబులంగాంచువైకుంఠవాసుఁడు నీలోకమందర్మిలిన్ సాధుసంరక్ష సేయంగ నేబుట్టినసామిత్రియన్ తమ్మునింగూడి మాకీమనిందోలి యత్తాటకిన్మోట తాటాబుగావించి తత్పూర్వన నిగూల్చి గాధేయుజన్మంబునుఁగాచి మహానిందరి

సంశ్లిష్టపయోనయ్యాహల్యన్ వడిం బ్రోచి ముక్కంటివిల్లుద్రుంచి శ్రీయంశ
జాతన్ మహీజాతఁ బెండ్లాడి యాజామదగ్న్యుద్ధతిన్ వేగఁ గోరాడి నీ
యానతిన్ కాననంబందునన్ గ్రుమ్మరంబోయి యచ్చోన రాదున్ విరా
ధున్ యమభ్యాగతున్ జేసి దుర్వార గర్వోన్నతిన్ మించు సద్దూషణా
ద్యసుర సైనికముం జంపి యాచేటుగోళ్ళప్రహస్మించు రాకాసిభంగం
బునోడించి మారీచు వేటాడి యవ్వాలినిం జెండి వారాశినిం గట్టి యా
రావణుం గొట్టి పాపంబులన్ నెట్టి భక్తావళిం గట్టిగా ప్రేమ చేపట్టి డెం
బై యసద్ధారితంబై సుభవ్యాలకంబై హృతాకంలకంబై మహాసౌఖ్య
దంబై సదాశోభితంబై ధరన్ గ్రాలగాఁ జేయునీలీల రామాకృతిన్ నీ
దుభార్యాలసద్గర్భమందాఁడి మాయామనుష్యాకృతిం బుట్టుచున్నాఁడ
మజ్జన్మతాకారణంబైన నీవెల్లగీర్వాణులు పుణ్యముల్ వొందఁగా నంటి
బుద్ధారుణాంగిలు సౌజన్యరాజన్య శేఖరవామాణిక్య దీపాంకురం బ్రోల్లస
ద్భవ్యనీరాజనస్ఫీత పాదాంబుజాతుండవై మించి చిన్మార్గ సంసర్గ
తర్కముక్తింం బొందఁగాంతుంచెవై సీతయుక్ సంతసంబొప్పగాయుం
డుమీయంచు కౌసల్యనాత్యంబులం బల్కగా నబ్బురంబంది యాభా
సువంశోద్భవుండౌ దశరథుంగాంచి బొంగి యోదేవదేవా మహాదేవ
సద్భావచిద్భావ లీలావిలాసంబునన్ దాడిమీబీజముల్పోలు నందో
పృపచంద్రాన బ్రహ్మాండముల్గర్భమందించి యోకాలి బుట్టించు బోఁపన్ హ
రింపంగ సామర్థ్యముంగల్గి తేజోమయాకారతన్మంచు నీమాయలె
న్నాడెఱుంగంగ నేర్చున్ సురారాధ్య సద్భావ్య భక్తద్విజారామలో
కాభిరామా లసత్సత్యనామా చిదానందభూమా, సదానందధా
మా రమాచిత్తకామా ననుం గావు శ్రీరామరామా భజేహం భజే
హమ్మటంచున్ భజించెన్.

ఓరీదశరథ ! దేవాది దేవుండసగు నన్నింతదనుక దెలియఁజాలక మందబుద్ధి
తోయిట్లేల చేలగా దలచుచున్నావు. వినుము పూర్వజన్మంబున కశ్యపుండవగు
నీవు ఘోరతపంబున ననునొప్పించి నేనీకు సుతుండనై జన్మించునటుల నావలన వ
రంబులంగాంచితివి గాన నిప్పుడేను నీపట్టమహిషియగు కౌసల్యాదేవి గర్భంబున నరుండనై

జన్మించి దుష్టాసురకోటుల ఖండించి భూభారంబువాప నిచ్చగించితి మజ్జన్మతా కారణ ప్రకారంబుచే నీకీర్తి లోకంబుల నాచంద్రతారార్కముగా మిగుల మహిమచే వెలయుంగాత, ఇంక జడుడవుగాక త్రికరణశుద్ధిచే నన్ను గుతెఱింగి భక్తి యింపుచు సుఖంబాననుండుమని వక్కాణించి మిన్నకుండుటయు, దశరథుండు డెందంబున నుబ్బరంబంది పరమానందంబునం బొంగి మేను పులకింప నాశ్రీయుతపతిని స్తుతియించి విస్మయుండై చుట్టె నిలుచుండియుండ కౌసల్యామహాదేవి కొంతవడికి మైదెలసి.

శ్లో॥ పతిమౌళిలనునిలుచునుంటు యుగగసి పత్నీతియు దిగ్గున పొంచె ।
నాతియునాథునిపదములకొరగుచు సనమస్కృతిపుముయనియెక్ ॥

ఇట్లు దేహంబు డెలసి మిగుల భక్తిచే సాష్టాంగముగ ప్రాణేశుని పదకమలముల పైంబడి వినయంబుగొపనల్లన.

రాగము మోహన.—ఆదితాళము.

యేహిమాం కీనికునియాకసల్లాంగిసలాంగె ॥ఆహా శ్రీప్రియ॥ యాకస॥
దినబరసత్మైంగసినమహాలమె । నాగిరధాకలగమోసన్యా ।
ఝులతరుఘులా వేసఖసాజపి హాయా। మోహదయాంకినగాగనలంగె ॥ఆహాజ॥

ప్రాణేశ్వరా, యిత్తరి యున్మత్తుండనై గుత్తుల కన్న జీవితేశ్వరుల ప్రేమల నిట్టి యపరాధంబు సల్పిన యిద్దరాత్మురాని యాసిరాగం వనవేయుజూపు, దయామయా, సౌరభాగరు ఘనసార కస్తూరి చందనాదుల తోడంగూడిన బాలనమిరానల్లన వీవ, నవ్వుమనమునగళీ రవంబుల నుయ్యాలో జంటాలోయని నెచ్చెలు లీహంసతూలి కాతల్పడోలికనూప మైనురచి దేవలె నాక్షమైనంబూపుక గాఢనిద్దురంజెందు నన్నిత్తర మన్నింపదగదు. తనుచిత్తవృత్తి నవలంబింపుమని లజ్జాకాంతకవదనయుక్తైయుండుట నిలువంబడియుండగా ప్రాణప్రియయగు కౌసల్యామహాదేవిని దశరథచక్రవర్తి గ్రుచ్చి సగౌరవంబున జేరంతీసి ప్రేమోక్తుల.

శ్లో॥ కౌసల్యామనుజాలప్యముచంద్రపటకి దసవతిసాగికరిపూర్ణా।
పౌమ్యాయయిమాసమ్మత్రమే మదిగలకుపుత్రిభావమ్మా।
నిరమరుదగునీచరితంబియ్యోడనిడుమోదంబుగానయ్యె ॥

ప్రియసఖీ, యీరవంత కార్యంబునకై నీపీకెతి చింతింప బనియేమి నను నీవృత్తి మదీయ స్వాగతంబున నారయుటం జేసి నీపై నలుకబూనుట మా కెంతయు ననుచితంబు గాదే, ప్రాణేశ్వరీ నీవంటి భాగ్యశాలిని యీముల్లోకములం గలుగనేర్చు నొక్కో, చెలీ, భర్తృపరిమాదంబు లేకికిని సహజములుగావే, గాన నీవింక చింతదక్కి సంతోషాయత్తచిత్తవై సదా పరమానందంబున నోలలాడుమని యాకీలకడించి ప్రియాపత్నులంగౌ

కొలం దీర్ఘనిరందారుణసంబుగ మహావిభవంబుగ రాజ్యంబు సేయుచు పుత్రోత్సవంబుఁ గానెదురుచూచునెడ. యప్పట్టి కాంతామణులకు నవమాసంబులు నిండ నొకనాడు మేలు సుముహూర్తంబున.

రాగము - బేహాగ్ - ఆదితాళము.

శ్రీమదయోధ్యానగరీదశరథ। రాజగృహహారియునతేలా ॥శ్రీ॥ కర్కాటకలగ్నపునర్వసునక్షత్రమేషరాశిగతఖరరశ్మౌ। ఉదయోగామి పూర్ణేందుమధ్యదిన। అసతాసంకులకుసుమితహో ॥శ్రీ॥ పుష్పసమయ మధుమాసపుణ్యతమశుక్లపక్ష యోజితగవనమీ। రవిమంగళగురు భృగు శనైశ్చర। గ్రహహోహో తేస్వోచ్చతావి ॥శ్రీ॥

ఈలాగున చైత్రశుక్లనవమి కర్కాటకలగ్న పునర్వసునక్షత్ర మేషరాశియందు రవి, మంగళ, గురు, శుక్ర, శనైశ్చరులను నైదుగురు గ్రహములు స్వోచ్చయందుండగా నట్టిమేలు శుభలగ్న ముహూర్తమునందు భగవంతుండయోధ్యానగరమును పాలించు దశరథ మహారాజునింట కౌసల్యాదేవిగర్భమునందును, పద్మనాభువంశసంభూతులగు కొందఱు కొడుకు కైకేయికిని, నిరువురు సుమిత్రకు జన్మింపనట్టి మహాసంతోష సమయంబున.

ఉ॥ దాసియొకర్తు వేడ్క దశరథ క్షితిభూపాలిక జేరి మ్రొక్కియో।
భాసుర వేదమూర్తులచు మిట్టిపుత్రులు గాంచిరిందఱీసు।
కాసుల కోలభాస్కవి-కాసుల శోభసలక్షణాంగిణీ।
న్యాసుల రఘునేత్రు స-నర్ఘ్యగుణాయుల నేఁడు సాధ్వరో॥

ముద్దుగుమ్మలగు కౌసల్యాకైకేయి సుమిత్రలకు బుత్రులు జన్మించిన తోడనే యంతఃపుర దాసి యొకతె మహానందము. కొంగవిరులు దురమునకనం బల్లవాడ, పయిగుబరుగున బరుగుమనబు క్రొంగొంగొ నిక్కుచ్చ సుమిట్టులు పయ్యెద నుబ్బ నెత్తిగొని మెక్కుడగుటచే వేగముతోక నడుమల్లలనాడ నొక్క వేసంబుహోక్షి రాజాస్థానంబుకే ముమ్మందుసాగిలపడి సంగ్లోష్ట్ర స్వామీ తమపట్టపుదేవులు కేంద్రము భగవానించెలు సకలకాంతి పరిభాసభాసమానులగు భగవారి నలువురను గాంచిరని దెల్పుటయు, దశరథమహారాజు నపరిమిత సంతోషంబున మోమింతయై భుజములుమూడై దూతికకు మణిహారంబిచ్చి యతిశయంబున కొల్పించి యంతఃపురంబుకేఁగి సుతాంతాద్రి యాప్త వర్గంబు రాబనిచి.

రాగము - సింధుకమాచ్ - ఆదితాళము.

శ్రీకరగురుదనుకరుణానుశిచే। పొరకటయుశముసుంగంటి॥ శ్రీకర। సచివరపాకటయశముసు గాంచె ॥శ్రీక॥ పుత్రోత్సవమీళరిగిల్గుటచే భూ

తిదానములుఁబొసఁగఁజేయును। పూజ్యులపెద్దల బుధులఁజేవింపను పుర
మునఁజాటఁగఁబనుపు॥ సకలవరవేత్తలరాఁగఁబనుపు॥ శ్రీకర॥ కారాగృహ
స్థులగుచోరుల। ఋణదలిర్పవిముక్తులఁజేసియు। సాకేతమునఁగల తూ
ర్యరవంబులు। భోరువెలుఁగనియమింపుసచివ। పౌరులసన్మానింపు॥ శ్రీ॥

సుమంత్రివరా! పూజ్యులగు వసిష్ఠభగవానుల కృపాతిశయంబున మదీయవంశంబు పరమపావనంబైనయది. పుత్రోత్సవం బయ్యెఁ గావున నాహ్లాదకరంబుగ భూరి సంతర్పణలతో సమిలి దానధర్మంబులు గావింప తగిన పరివారంబు నియోగింపుము. కారాగృహవాసులకు తత్క్షణ [illegible] నొసఁగుము. మఱియు పురమందు పౌరులకు సమిత వైభవముమీఱ తగు నుపాయంబు లమర్చి మంగళతూర్యవాద్యనినదంబులు చెలంగఁజేయుమని వచించి నిరంతరాయముగ, దశరథుండు [illegible] పుత్రులకు జాతకర్మాది యథోచిత కృత్యంబులాచరించి [illegible].

శ్లో॥ నామకరణమాద్యంబులు కార్యములు సలుపుము [illegible] ।
సీమముల [illegible] దిగనసిస్తావులను నేర్పుగా [illegible]

ఇట్లు నియమించుటయు వసిష్ఠాది మహర్షులు [illegible] మంత్రములు [illegible]. [illegible] కార్యంబులు నిర్వర్తించి జ్యేష్ఠుండగు [illegible] సకల సుగుణాభిరాముండై లక్ష్మీశోభితమూర్తియై వెలయువాఁడుగాన శ్రీరామనామ [illegible] [illegible] ద్వితీయుండు [illegible] భరతుండని [illegible] యు [illegible] సుగుణములు ధరించువాఁడుగాన [illegible] తాత్రిశతాగరులలో [illegible] లక్ష్మణుండనియు అనుజుండు [illegible] శత్రుఘ్నుండనియు [illegible] నిట్లు [illegible] బున దశరథుండిడిన భూపతులు [illegible] [illegible] పురంబున చేడియలందఱు [illegible] వినోదంబున.

శ్లో॥ ఒలకుండికలఁ [illegible] ములు [illegible] పవిత్రులు [illegible] ।
చిలుకలకోయిలకులుమాధురిపలుకులఁ [illegible] వేగన ।
[illegible] ము [illegible] ములు [illegible] ।
భూపతిసతులుసంతోషముమీఱఁగ భుజములఁ [illegible] ॥
చెలువముమీఱఁగ చెలులు [illegible] గూడియు [illegible] గృహములను
తెలుపులమూసిరవది [illegible] వేడుకతోనచాతుర్యముప్పగ [illegible] ॥

శ్రీ రామ జననము.

ఈతీరున బాలింత రాండ్రగు కౌసల్యా కైకేయి సుమిత్రలు జలకుండిక లెత్తుకొని చెలులగుమితోడ గృహంబులంజేర వదినెలు మరదండ్రుగాగల వరుసగల పుణ్యాంగనలు కవాటముల బంధించి మగనిపేరు నుడివినగాని తలుపుల దెరువమని పలుకుచు.

రాగము-కమాచ్-చాపుతాళము.

వచియింపుము బాలా! నామ మేల ॥ వచి ॥ వచియింపుము మావల్లభు నామము॥ పచరింపఁగా సిగ్గాయెనా తులయెదురను ॥వచి॥ మగనిపేరుమదియు మగకచదువను। నాయుదిమీమదినై పగసేక ॥వచి॥ కలువ్రదీరమీకాంతుని నామము। బిరబిరనుపవగిబింకమింకేల ॥ వచి ॥

ఇట్లు చేడియలందఱు గృహంబున గుమిగూడి మగనిపేరు వచించినంతక్కలోనం బ్రవేశించు టెటులని మేలమాడుచుండ, యాండ్రాంతలు సిగ్గున మోములువంచి చిఱునగవులు నవ్వుచుండుట; వృద్ధాంగనలు కొందఱుగనుగొని యమ్మలారా! మీప్రియునిపేరు వచింప నిత్తఱి మీకేయగ్గలగయ్యంబున పలుకుదని బుజ్జగింపుచుండ నతి కొందఱు నరివనితలు వారంజూచి యేమమ్మగాయిమారి కంకాయబద్ధలమ్మా! మగని పేరు చెప్పుటకే నింతబిడియమా? పసిపాపలు కాబోలు? వెన్నబెట్టిన మ్రింగను, వేళ్ళు బెట్టిన గొఱుకనేరని నిట్లనేక విధంబులఁ బలుకుచుండ కౌసల్యా కైకేయి సుమిత్రలు సేయునదిలేక యానందడిని యల్లన శ్రీసకల దిగంతకీర్తివిశ్రాంతరాజన్య మూర్ధాభిషిక్తులును. సకల సద్గుణులగు దశరథులు మాప్రభులని పలుకుటయు నాచిలుకలకొలుకులు ఘొల్లున నగి సేయుచు గృహప్రవేశంబు గావించి యానందానంద కందలిత హృదయారవిందులై చంద్రసూర్యుల ధిక్కరించు తేజోవిశేష సమన్విత శిశువులగు శ్రీరామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల నవరత్నస్థగిత సువర్ణమయంబగు సువర్ణడోలికల యందునిచి యాకలకంఠులు లాకలకంఠరవంబుల మిగుల నుత్సాహంబున.

లాలిపాట హిందుస్తాని-కాఫి ఆదితాళము.

లాలీలాలీ శ్రీరామాలాలీ। లాలీలక్ష్మణభరతశత్రుఘ్నలాలీ॥లాలి॥ దినకరాన్వయ మహితదశరథతనయులాలీ। వినుతమంగళ మహాముఖజితచంద్రాలాలీ ॥లాలీ॥ నవమన్మథాకార మోహనమూర్తిలాలీ। ధవళకు

వలయుసమనేత్రాభిషవ్యా॥ లాలీ॥ కంబుకంధర చరణారవిందలోలా॥ వంది తామరబృందా శ్రీరామచంద్రా లాలీ॥ లాలీ॥

ఇవ్విధంబున మిగుల ప్రేమాతిశయంబున నుయ్యాల నుయ్యాల వాగుచు ప్రమోదము కడుము దంబుననుండ దశరథరాజేంద్రుండు పుత్రోత్సవంబు కడిమి పరమానందంబున నొంగి పుత్రుల బోషించుకొనుచు ధర్మంబు దప్పక రాజ్యంబు పాలింపుచు సుఖంబుగనే జనులంగూడి మిగుల శుభవార్తాశయంబుల జెంపొందుచుండెను.

మంగళహారతి - హిందూస్థానీ సురటి - చాపుతాళము

మంగళమిదిగో। సుదసగోపాలా। జయమంగ॥ ఉంగజదనక ఘనమేఘశుభాంగ॥మంగ॥ నందనందన గోవిందా మాధవ। వందితసుజనశ్రీవరముకుందా॥మంగ॥ రాధారమణా రాక్షసదమనా। రాజితమణిగణ రమ్యసుభూషణ॥మంగ॥ పోషితబంధుజన పుండరీకనయన। నారద సాకవినమిత శ్రీచరణా॥మంగ॥

చ॥ నలువగుభక్తి రామజన-సంబగు సీతకు నెవ్వరేనియున్
చెలువుగ నిన్ను వ్రాసిన చ-దించిన భారము చేయుచాలినన్
వలనగ నొక్క కష్టముకు-వాపు సనేకభవార్జితాఘముల్
దొలగును దుఃఖము ల్పుభము నొరపు సంపద లిచ్చు నిచ్చలున్॥

కం॥ ఆరామానుగ్రహమున। నీరమ్యచరిత్రము నస-న్నల్లెడ తెలుగున్
వారని తేనసనాశక। తారార్కంబగుచు బుధుల-దారిత్రేగా

కం॥ సత్యాయుక్తి శుభము నా। నిత్యమహావిభవదాన-నిర్మల కరుణా।
భృత్యాళి తేంద్రముఖామర। స్తుత్యాకారప్రకార-సత్యవిచారా।

సుగంధి॥ శీలతారకానుకూల - సేవితామరావన
శ్రీలతాని బద్ధరమ్య - చేతసామలీమసా
ఫాలతాంగి మోహనాంగ - భూవిలాసపాండురా
వాలకాలసత్కృపాల - వాలగోపభావనా॥

మాలిని॥ అనుపమమనోహారా - యంగనాచిత్తచోరా
సనకముఖవిచారా - సర్వలోకోపకారా।
జనకభయవిదారీ - సత్యవాక్యప్రచారీ।
ఘననిభపటుకాయా - కంజభూవ్యాప్తికాయా॥

గద్య॥ ఇది శ్రీరాధాగోపాలకృష్ణ చరణారవింద మకరందబిందు
తుందిలేందిందిరాయిత, భారద్వాజ గోత్రపవిత్ర, నందమాంబా
గర్భశుక్తి ముక్తాఫల, హాసునాఖ్య తనూభవ, సంగీత
సాహిత్యవిద్యావైభవ, శ్రీకబీర్ దాస్ చారిత్ర హరి
కథారచన భాగధేయ, సకలసుజనవిధేయ,
నౌషర్ వాన్ జీ కవినామధేయ ప్రణీతం
బైన శ్రీరామ జననంబను చారిత్రంబు
నందు ౦౦డవ భాగము

సర్గము సంపూర్ణము.

శ్రీరాధాగోపాలకృష్ణ పరబ్రహ్మార్పణమస్తు.

